# కర్నూలు I నంద్యాల వార్త

I నవంబర్ 2025 | శనివారం | పేజీలు 4


## శ్రీశైలం డ్యాం రేడియల్ I క్రస్ట్ గేట్ తెరిచివేత.



**శ్రీశైలం ప్రాజెక్టు అక్టోబర్ 31, ప్రభాతవార్త :** శ్రీశైలం డ్యాం రేడియల్ క్రస్ట్ గేటు ను శుక్రవారం నాడు సాయంత్రం 6 గంటలకు పది అడుగుల ఎత్తు మేరకు తెరచి దిగువ నాగార్జునసాగర్ కు 27,041 క్యూసెక్కుల నీటిని విడుదల చేయడం జరుగుతుంది. వరద ప్రవాహం పెరగడంతో జలాశయం ఇంజనీర్లు నీటిని దిగువ కు సాగనంపుతున్నారు. శ్రీశైలం జలాశ నీటిమట్టం శుక్రవారం సాయంత్రం 6 గంటల సమయానికి 884.60 అడుగులుగా ఉండగా నీటి నిల్వ సామర్థం 213.4011 టీఎంసీలుగా నమోదు అయింది. ఎగువ జూరాల నుండి విద్యుత్ ఉత్పత్తి అనంతరం 46,211 క్యూసెక్కులు , సుంకేసుల నుండి 22,230 , క్యూసెక్కులు, హంద్రీ నుండి 250 క్యూసెక్కులు శ్రీశైలం డ్యాంకు ఇన్ఫ్లోగా వచ్చి చేరుతున్నాయి. శ్రీశైలం కుడిగట్టు కుడి గట్టు జల విద్యుత్ కేంద్రంలో ఉత్పత్తి అనంతరం 27,041 క్యూసెక్కులు, ఎడమ గట్టు జల విద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తి అనంతరం 35,315 క్యూసెక్కుల నీరు దిగు విడుదల చేయడం జరిగింది.

## పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి

**: మంత్రి టీజీ భరత్ దసరా సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు వస్త్రాల పంపిణీ**

**కర్నూలు, హాస్పిటల్ అక్టోబర్ 31 ప్రభాతవార్త :** పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. నగరంలోని 15వ వార్డు పరిధిలోని దామోదరం సంజీవయ్య మున్సిపల్ పార్కులో, వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పామన్న ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు నూతన దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి టీజీ భరత్, కార్మికులకు వస్త్రాలు అందజేశారు. ప్రతి సంవత్సరం దసరా పర్వదినం సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని ఆయన తెలిపారు. నగర పారిశుధ్యాన్ని మెరుగుపర్చడంలో కార్మికులు చేస్తున్న కృషి ప్రశంసనీయం అని పేర్కొన్నారు. కర్నూలు నగరాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దేందుకు అభివృద్ధి పనులు శరవేగంగా కొన సాగుతున్నాయని, అన్ని వార్డుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శివమ్మ, నాయకులు అబ్బాస్, జేమ్స్, రవికుమార్, బూత్ ఇంచార్జిలు తదితరులు పాల్గొన్నారు.



## స్పెషల్ ఆఫీసర్లు.. ప్రతి వారం మండలాలకు వెళ్లాలి

- ఆస్పత్రులు, పాఠశాలలు, హాస్టళ్లు, అంగన్వాడీ సెంటర్లు, సచివాలయాలను తనిఖీ చేయాలి ..
- బిసి హాస్టళ్లలో పదవతరగతి ఉత్తీర్ణత శాతం పెంచాలి ..

**జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి**



**కర్నూలు, అక్టోబర్ 31, ప్రభాతవార్త :** నియోజకవర్గ, మండల స్పెషల్ ఆఫీసర్లు ప్రతి వారం తప్పనిసరిగా కేటాయించిన మండలాలకు వెళ్లి ప్రభుత్వ సంస్థల పనితీరును సమీక్షించాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి ఆదేశించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మూడు రోజుల పాటు 91 శాఖల అధికారులతో నిర్వహించిన ఇంటరాక్టివ్ సెషన్లో శుక్రవారం ఆమె మాట్లాడారు. పరిశ్రమల శాఖ, ఏపీఐఐసీ, ఎనర్జీ, నెడ్క్యాప్, హ్యాండ్లూమ్స్, మైన్స్ అండ్ జియాలజీ, సంక్షేమ శాఖలు, మున్సిపాలిటీలు, పబ్లిక్ హెల్త్ వంటి విభాగాల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ స్పెషల్ ఆఫీసర్లు ప్రతి వారం మండలాలకు వెళ్లి ఆస్పత్రులు, పాఠశాలలు, హాస్టళ్లు, అంగన్వాడీ సెంటర్లు, సచివాలయాలను తనిఖీ చేయాలని సూచించారు. ఆస్పత్రుల్లో వైద్య సేవల అందుబాటు, పాఠశాలల్లో విద్యా బోధన, మధ్యాహ్న భోజన నాణ్యత, హాస్టళ్లలో పిల్లల వసతి సదుపాయాలు, అంగన్వాడీల్లో పౌష్టికాహారం వంటి అంశాలను సమీక్షించాలన్నారు. వ్యవసాయ, ఉద్యాన శాఖల క్షేత్ర స్థితిగతులు, మైక్రో ఇరిగేషన్ అమలు, రైతులకు అనుబంధ ఆదాయంగా పశుసంవర్ధక యూనిట్ల మంజూరు వంటి అంశాలపై కూడా దృష్టి సారించాలని సూచించారు. హాస్టళ్ల పరిశుభ్రత, భోజన నాణ్యత, తాగునీటి సదుపాయాలు, టాయిలెట్ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. రూరల్ ప్రాంత హాస్టళ్లలో స్వచ్ఛ భారత్ మిషన్ కింద టాయిలెట్ నిర్మాణానికి ఆర్డబ్ల్యూఎస్ ద్వారా, అర్బన్ హాస్టళ్లకు మున్సిపల్ కమిషనర్ల ద్వారా ప్రతిపాదనలు పంపాలని సూచించారు. బిసి హాస్టళ్లలో రూ.89 లక్షలతో చేపడుతున్న మరమ్మతులను త్వరగా పూర్తి చేయాలని, హాస్టళ్లలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, సెప్టిక్ ట్యాంకులు క్లీన్ చేయాలని, ప్రతి మూడు నెలలకు ముళ్ళ పొదలను తొలగించాలని ఆమె అధికారులను ఆదేశించారు. బిసి హాస్టళ్లలో పదవతరగతి ఉత్తీర్ణత శాతం పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని బిసి వెల్ఫేర్ అధికారులను సూచించారు. అలాగే హాస్టళ్లలో ఫిర్యాదుల పరిష్కారం, ఫీడ్బ్యాక్ కోసం ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ టోల్ఫ్రీ నంబర్ 1800 425 4299 ను ప్రదర్శించాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో డిఆర్ఓ సి. వెంకట నారాయణమ్మ, సిపిఓ భారతి, హౌసింగ్ పీడీ చిరంజీవి, జిల్లా పరిషత్ సీఈఓ నాసరరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, ఇతర జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.



## తుఫాన్ తగ్గిన తర్వాత గుర్తొచ్చిన ప్రజలు

**: జగన్పై తిక్కారెడ్డి ఫైర్**

**: ప్రకృతి వైపరీత్యాల సమయంలో గడప దాటని జగన్..!**

**కర్నూలు, హాస్పిటల్ అక్టోబర్ 31 ప్రభాతవార్త:** ప్రకృతి వైపరీత్యాల సమయంలో గడప దాటని జగన్ ఇప్పుడు చంద్రబాబుపై విమర్శలు చేయడం హాస్యాస్పదమని టిడిపి పార్లమెంట్ అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి విమర్శించారు. మొందా తుఫాన్ సమయంలో చంద్రబాబు ముందస్తు చర్యలు తీసుకుని ప్రజలను, ప్రభుత్వ యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారని, ప్రాణనష్టం లేకుండా కాపాడారని తెలిపారు. తుఫాన్ తగ్గిన తర్వాత మాత్రమే జగన్ ప్రజలపై ప్రేమ చూపించడం నటన అని ఎద్దేవా చేశారు. తుఫాన్ సమయంలో గడప దాటక, తర్వాత హెలికాప్టర్లో చక్కర్లు కొట్టిన జగన్, గతంలో రైతులపై లాఠీచార్జ్ చేయించిన ఘటనలను ప్రజలు మరచిపోలేదని గుర్తు చేశారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో చంద్రబాబు స్వయంగా ఏరియల్ సర్వే చేసి సహాయ చర్యలు ప్రారంభించగా, జగన్ మాత్రం ప్యాలస్లో కూర్చొని చానళ్ల ద్వారా తప్పుడు ప్రచారం చేస్తున్నారని తిక్కారెడ్డి విమర్శించారు. "చిత్తశుద్ధి ఉంటే వరద బాధితులను ఆదుకో, చౌకబారు రాజకీయాలు మానుకో" అని జగన్కు హెచ్చరిక చేశారు.



## రోగులకు మెరుగైన.. వైద్యసేవలు అందించాలి

**: వార్డులు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని ఆదేశాలు**

**: కలెక్టర్ డా. ఏ. సిరి**




**కర్నూలు, హాస్పిటల్ అక్టోబర్ 31 ప్రభాతవార్త :** జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలోని వివిధ వార్డులను సందర్శించి రోగుల బాగోగులను తెలుసుకున్నారు. వైద్యులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని ఆమె ఆదేశించారు. క్యాజువాలిటీ, సూపర్ స్పెషాలిటీ, న్యూరో సర్జరీ, రెస్పిరేటరీ ఇన్ఫెక్షన్, ఫిమేల్, మేల్ ఆర్థో తదితర వార్డులను పరిశీలించి రోగులతో మాట్లాడారు. వైద్యులు, సిబ్బంది అందిస్తున్న సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. వైద్యాధికారులతో మాట్లాడుతూ కలెక్టర్ వార్డులను శుభ్రంగా ఉంచడం, నీరు, విద్యుత్, మరుగుదొడ్ల సదుపాయాలు సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో లెప్రసీ (కుష్టు వ్యాధి) నిర్మూలన దిశగా ప్రజల్లో అవగాహన కల్పించాలని లెప్రసీ అధికారిని ఆదేశించారు. న్యూరో సర్జరీ, యూరాలజీ ఆపరేషన్ థియేటర్లు డిసెంబర్ నాటికి పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఏపీఎంఎస్ఐడిసి ఇంజనీర్లకు సూచించారు. ఈ సందర్శనలో జి.జి.హెచ్ సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వర్లు, డా. భాస్కర్, డా. వెంకటరమణ, ఏఓ సింధు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్లలో.. రుచికరమైన భోజనం అందించండి

- : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచన
- : భోజనం నాణ్యతను పరిశీలించిన కలెక్టర్
- : రోజుకు 650 టోకెన్లు.. అవసరాన్ని బట్టి పెంపు సూచన
- : నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని ఆదేశం



**కర్నూలు, అక్టోబర్ 31, ప్రభాతవార్త :** జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి ఎన్టీఆర్ అన్న క్యాంటీన్ల ద్వారా ప్రజలకు రుచికరమైన, నాణ్యమైన భోజనం అందించాలన్నారు. అలాగే క్యాంటీన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రాంగణంలోని ఎన్టీఆర్ అన్న క్యాంటీన్ను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. భోజనం చేస్తున్న ప్రజలతో మాట్లాడుతూ భోజనం నాణ్యత, రుచి, పరిమాణం, సర్వింగ్ విధానం వంటి అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. గత వారం భోజనం కొంచెం కారంగా ఉండాలని ప్రజలు సూచించడంతో, ఆ మేరకు మార్పులు చేసినట్లు సిబ్బంది వివరించారు. ప్రస్తుతం రుచి మెరుగుపడిందా అని అడిగిన కలెక్టర్కి ప్రజలు "భోజనం రుచికరంగా ఉంది, నాణ్యత బాగుంది" అని తెలిపారు. భోజనం ప్రతి ఒక్కరికీ సరిపడే విధంగా అందించాలని కలెక్టర్ సూచించారు. రోజుకు సుమారు 650 టోకెన్లు అందిస్తున్నట్లు సిబ్బంది తెలియ జేయగా, అవసరాన్ని బట్టి టోకెన్ల సంఖ్యను పెంచే అవకాశాన్ని పరిశీలించాలని ఆమె సూచించారు. క్యాంటీన్ పరిసరాలను శుభ్రంగా ఉంచి పరిశుభ్రతపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని సిబ్బందిని ఆమె ఆదేశించారు.

## పోలీసు అమరవీరులకు.. నివాళులు

**: అమరవీరులను స్మరించిన కర్నూలు పోలీసులు..**

**: కొండారెడ్డి బురుజు నుండి అంబేద్కర్ విగ్రహం వరకు కొవ్వొత్తుల ర్యాలీ**



**కర్నూలు, అక్టోబర్ 31, ప్రభాతవార్త :** పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించేందుకు కర్నూలు పోలీసులు శుక్రవారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం కర్నూలు పోలీసు కార్యాలయం నుండి ప్రారంభమైంది. కొండారెడ్డి బురుజు వద్ద నుంచి పెద్ద మార్కెట్ రోడ్డులోని అంబేద్కర్ విగ్రహం వరకు కొవ్వొత్తుల ర్యాలీ కొనసాగింది. పోలీసు బ్యాండ్ సంగీతం మధ్యలో అధికారులు, సిబ్బంది, ఎఆర్, ఎపిఎస్పి, ఎస్డిఆర్ఎఫ్ బృందాలు, సివిల్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీసు అమరవీరులను స్మరించుకోవడం ప్రతి పోలీసు బాధ్యత అన్నారు. ఈనెల 21 నుండి 31 వరకు అమరవీరుల వారోత్సవాల సందర్భంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, ఎపిఎస్పి 2వ బెటాలియన్ డిఎస్పీలు ఎస్.ఎం. భాషా, రవికిరణ్, వెంకట శివుడు, వెంకటరమణ, సిఐలు, ఆర్ఐలు, ఎస్సైలు తదితరులు పాల్గొని అమరుల త్యాగాలకు నివాళులర్పించారు.

## కొలిమిగుండ్లలో గ్రామాలవారిగా సమీక్ష



**: మంత్రి బీసీ జనార్ధన్రెడ్డి**

**కొలిమిగుండ్ల, అక్టోబరు 31, ప్రభాతవార్తః** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని బెలుం గుహాల వద్ద శుక్రవారం గ్రామాల వారిగా సమీక్ష సమావేశంలో పాల్గొనడానికి వచ్చిన మంత్రి బీసీ జనార్ధన్రెడ్డి ముందుగా నాపరాతి గనుల యజమానుల సమావేశంలో నాపరాతి సమస్యలను పరిశ్రమ గనుల యజమానులు నాపరాతి సమస్య గురించి మంత్రికి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గనుల శాఖ మంత్రి కొల్లురవీంద్ర దృష్టికి నాపరాతి సమస్యను తీసుకెళ్లి నావంతు కృషిచేస్తానని ఈసందర ్భంగా నాపరాతి యజమానులకు తెలిపారు. అనంతరం గ్రామాల్లో టిడిపి నాయకులను గ్రామాల వారిగా పిలిచి సమస్యలు తెలుసుకొని సమీక్షసమావేశం నిర్వహించారు. అనంతరం ఎంపీడిఓ కార్యాలయానికి వచ్చి మండల అధికారుల సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామాల్లోని సమస్యలను అధికారులు పరిష్కరించాలని ఈసందర్భంగా అధికారులు మంత్రి అదేశాలిచ్చారు. ఈయన వెంట మండల టిడిపి అధ్యక్షులు మూలే రామేశ్వర్రెడ్డి, విఆర్ లక్ష్మీరెడ్డి, నంద్యాల రామేశ్వర్రెడ్డి, జయలక్ష్మీరెడ్డి, పులి ప్రకాష్రెడ్డి తదితర గ్రామాల టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డివైడర్ను ఢీకొన్న.. కారు ఒకరు మృతి

**: మరొకరికి గాయాలు**



**ఆళ్లగడ్డ, అక్టోబరు 31, ప్రభాతవార్తః** ఆళ్లగడ్డ మండల పరిధిలోని బత్తులూరు గ్రామ సమీపంలో శుక్రవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కడప నుండి ఇద్దరు వ్యక్తులు కర్నూలుకు కారులో వెళ్తుండగా కారు డివైడర్ను ఢీకొంది. కారులో ప్రయాణిస్తున్న రమణారెడ్డి మృతిచెందగా, ఇంకోక వ్యక్తి వినయ్కి గాయాలయ్యాయి. ఘటన స్థలాన్ని రూరల్ ఎస్ఐ వరప్రసాద్, సిబ్బంది చేరుకొని వారిని ఆళ్లగడ్డ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదుచేసి దర్యాప్తుచేస్తున్నామని ఎస్ఐ వరప్రసాద్ తెలిపారు.

## రాష్ట్రీయ ఏక్తా దివాస్

**: కర్నూలులో రన్ ఫర్ యూనిటీ**



**కర్నూలు, 31 అక్టోబర్ 2025, ప్రభాతవార్త :** కర్నూలులో రాష్ట్రీయ ఏక్తా దివాస్ రన్ ఫర్ యూనిటీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. యూనిటీ రన్ను అడిషనల్ ఎస్పీ (ఆడ్మిన్) హుస్సేన్ పీరా జెండా ఊపి ప్రారంభించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా జరిగింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పిలుపు మేరకు సివిల్ అధికారులు, ఎఆర్, ఎపిఎస్పి, హోంగార్డులు, క్రీడాకారులు, ఎన్సిసి విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఈ ఐక్యతా పరుగులో పాల్గొన్నారు. ఐక్యతా పరుగు కొండారెడ్డి బురుజు నుంచి ప్రారంభమై రాజ్విహార్ కూడలి వరకు విజయవంతంగా కొనసాగింది. ఈ యూనిటీ రన్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు దక్కించిన క్రీడాకారులకు అదిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా బహుమతులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, సర్దార్ వల్లభాయ్ పటేల్ భారత ఐక్యతకు చేసిన సేవలను గుర్తుచేసి, అక్టోబర్ 31ను రాష్ట్రీయ ఏక్తా దినంగా జరుపుకోవడం దేశ సమైక్యతకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. దేశ భద్రత, సమగ్రత పరిరక్షణ అందరి బాధ్యత అని, ఈ కార్యక్రమం ద్వారా ఐక్యత సందేశాన్ని ప్రతి ఒక్కరికి చేరేలా చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎఆర్ అదిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్, పోలీసు వెల్ఫేర్ హాస్పిటల్ డాక్టర్ స్రవంతి, పట్టణ సీఐలు, ఆర్ ఐలు, ఎస్సైలు, ఆర్ఎస్సైలు, హోంగార్డులు, క్రీడాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం సమగ్రంగా, విజయవంతంగా ముగిసింది.



## మంత్రాలయం సీఐని అభినందించిన జిల్లా ఎస్పీ

**– ప్రధాని మోదీ పర్యటనలో అవాంఛనీ ఘటనలకు తావులేకుండా కృషి చేసిన సీఐ**



**మంత్రాలయం, అక్టోబరు31, ప్రభాతవార్త;** కర్నూలు జిల్లాలో ఇటీవల ప్రధానమంత్రి నరేంద్రమోదీ పర్యటనలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా తనవంతు బాధ్యతగా నిర్వర్తించిన మంత్రాలయం సీఐ పి.రామానుజులు సేవలను జిల్లా ఎస్పీ విక్రాంత్పాటిల్ అభినందించారు. ఈ మేరకు ఎస్పీ అభినందిస్తూ శుక్రవారం కర్నూలులోని వ్యాస్ ఆడిటోరియంలో ప్రశంసా పత్రం అందించారు. విధి నిర్వహణలో చురుగ్గా ఉంటూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా సీఐ వ్యవహరించారని, ఆయన సేవలను ఎస్పీ కొనియాడారు. ఎస్పీ తనను అభినందించడం సంతోషంగా ఉందని సీఐ రామానుజులు తెలిపారు.

## నంద్యాల వరి రైతులకు.. అండగా భూమా

**నంద్యాల అక్టోబరు 31,ప్రబాతవార్తప్రతినిధి** మొంథాతుపాన్ ప్రబావముతో తీవ్ర నష్టాన్ని చవి చూసిన నంద్యాల మండలంలోని పలు గ్రామాల రైతులను మాజీ యంయల్ఏ భూమా బ్రహ్మానందరెడ్డి స్వయంగా వెల్లి వారిని పరామర్శించారు. శుక్రవారము నంద్యాల మండలంలోని పలు గ్రామాల్లో దెబమ్బ తిన్న విర పంటలను భూమా పరిశీలించారు. పొలాల్లోకి వెళ్లడానికి కాలువల్లో మోకాటి లోతు వరద నీరు ఉన్న అందులోని నుండి వెల్లి వరి పొలాలను పరిశీలించారు. కింద పడి పోయిన వరి పంటను మహిళలు రైతులుచకట్టలు కట్టుతు తమ నాయకుడికి తమ గోడును వివరించగా వారిని ఓదార్చారు. వ్యవసాయ అదికారలతో మాట్లాడి నష్టపోయిన ప్రతి రైతులకు ప్రభుత్వం తరుపున తక్షణ సహాయం అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులు ఎవరు అందోళన చెందవద్దని నేను ఉన్నాన మన ముఖ్యమంత్రితో మాట్లాడి అందరికి సహాయం చేయిస్తానని చెప్పారు.



# వేలిముద్రలు వేయించుకుని..సరుకులు ఇవ్వని డీలర్‌పై చర్యలు తీసుకొండి..!

**– రేషన్ అడిగితే బెదిరిస్తున్నట్లు గ్రామస్తుల ఫిర్యాదు..**



**కోలమాన్‌పేట(కోసిగి),అక్టోబరు 31, ప్రభాతవార్త :** రేషన్ కోసం తమతో వేలిముద్రలు వేయించుని రేషన్ వేయకుండా డీలర్ సతాయిస్తున్నాడని, రేషన్ ఇవ్వాలని గట్టిగా అడిగితే తమను బెదిరిస్తున్నాడని ఈ రేషన్ డీలర్‌పై చర్యలు తీసుకోవాలని కొలమాన్‌పేట గ్రామస్తులు అధికారులకు ఫిర్యాదు చేసారు..కోసిగి మండలం కొలమాన్‌పేట గ్రామ రేషన్ దుకాణం డీలర్ ఆవుల మారెప్ప అనే డీలర్ రేషన్ వచ్చిన సమయంలో తమతో వేలు ముద్రలు వేయించుకున్నాడని, తీరా రేషన్ ఇవ్వకుండా తమను సతాయిస్తూ బెదిరిస్తున్నాడని గ్రామానికి చెందిన మదిరి పెద్ద లక్ష్మయ్య, అరవ సురేష్, కామన్‌దొడ్డి ఉసేని, తిప్పలదొడ్డి ఎల్లమ్మ, ఫాతిమాబీ, ఆదోని కృష్ణ, జ్ఞానేష్‌లు శుక్రవారం అధికారులకు ఫిర్యాదు చేసారు.. గతంలో రేషన్ సరుకులు సక్రమంగా కార్డుదారులకు ఇవ్వకపోవడంతో సంబందిత రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు..కాగా రెవెన్యూ అధికారులు ఆ డీలర్‌ను దుకాణంను విచారణ చేపట్టగా అందులో అక్రమాలు వెలుగు చూసాయని, దీంతో అప్పటి ఆదోని సబ్ కలెక్టర్ ఈ డీలర్‌ను సస్పెండ్ చేయడం జరిగిందన్నారు..దీనిని మనసులో పెట్టుకుని తమను గ్రామంలో వేదిస్తున్నట్లు, తాను ఎస్సీనని అందరిపై ఎస్సీ కేసు పెడుతానంటూ బెదిరింపులకు గురి చేస్తున్నట్లు తెలిపారు..మేము గ్రామంలో ఎస్సీలు, బీసీలు అందరం అన్నదమ్ములుగా కలిసి మెలిసి ఉంటునాన్నమని అయితే ఈ రేషన్ డీలర్ మాత్రం తమపై ఎస్సీ కేసు పెడుతానంటూ గ్రామంలో భయాభ్రాంతులకు గురి చేస్తున్నాడని తెలిపారు..కావున ఈలాంటి రేషన్ డీలర్ తమకు వద్దని, వెంటనే ఇతనిని శాశ్వతంగా తొలగించి తమకు సక్రమంగా రేషన్ సరుకులు అందించే వారిని ఏర్పాటు చేయాలని కొలమాన్‌పేట గ్రామస్తులు డిమాండ్ చేశారు..

## మైపర్‌లో ఘనంగా నేషనల్ యూనిటీ డే

**కర్నూలు విద్య, అక్టోబరు 31, ప్రభాతవార్తః**



నగరంలోని ఏ క్యాంపు నందు గల మైపర్ ఫార్మసీ కళాశాల యందు శుక్రవారం నేషనల్ యూనిటీ డేను ఘనంగా నిరవ్హించారు. ప్రతి సంవత్సరం సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఈదినం నిర్వహించడం జరుగుతుంది. ముఖ్యంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశం కోసం చేసిన సేవలను ప్రతిఒక్కరు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. చిన్న చిన్న సంస్థానాలుగా ఉన్న భారతదేశాన్ని అఖండభారతం చేయడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి ఎంతో ఉంది. ప్రతిఒక్కరు దేశభక్తి కలిగి ఉండాలని దేశసమగ్రత సుస్థిరతను కాపాడుతామని ప్రతిఒక్కరితో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ముందుగా సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు అర్పించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.రాజ్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ కాసర్ల సురేష్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు బందును జయప్రదం చేయండి



**ఆదోని, అక్టోబర్ 31, ప్రభాతవార్త :** ఆదోని జిల్లాతో పాటు, పెద్ద హరివనం గ్రామాన్ని మండలం చేయాలని కోరుతూ గ్రామ సాధన కమిటీ సభ్యులు ఆదినారాయణ రెడ్డి, రాఘవేంద్ర ఆచారి,మెడికల్ నాగరాజ్, రేణుకచారి, కర్రెప్ప, సున్ను సాబ్,తిమ్మప్ప శనివారం బందుకు పిలుపునిచ్చారు.శుక్రవారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత కొత్త జిల్లాలు తోపాటు డివిజన్ కేంద్రాలు నూతన మండలాలు ఏర్పాటు చేస్తుందన్న ప్రకటనతో వివిధ దశలుగా కార్యక్రమాలు చేపడుతున్నామని, అత్యంత విశాలమైన పెద్ద హరివనం గ్రామాన్ని, మండలంలోని అతిపెద్ద గ్రామాన్ని మండలం కేంద్రం చేయాలని గత కొన్ని రోజులుగా పెద్ద హరివనం గ్రామాన్ని మండలానికి కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ వివిధ రకాలుగా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. విద్యార్థులు, యువకులు, మహిళలు,రైతులు,గ్రామస్తులు ముఖ్యంగా వ్యాపారస్తులు, విద్యాసంస్థలు, బ్యాంకర్లు కూడా సహకరించాలని ఈ బందుకు ప్రతి ఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## ఘనంగా ఏఐటీయుసి 106వ అవిర్భావ దినోత్సవ వేడుకలు



**కొత్తపల్లె, అక్టోబరు 31, ప్రభాతవార్తః** కొత్తపల్లె మండల కేంద్రం ఏఐటియుసీ 106వ అవిర్భావ దినోత్సవం సందర్భంగా కొత్తపల్లె మండల కార్యదర్శి కేతం వెంకటశివుడు యాదవ్, జెండావిస్కరణ చేసి ఘనంగా అవిర్భావ దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 1920 అక్టోబరు 31న బొంబాయి నగరంలో ఏఐటియుసి స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో బ్రిటీష్ వాదులను ఈదేశాన్ని నుండి తరిమికొట్టెందుకు అవిర్భవించడం జరిగిందన్నారు. అనాటి నుండి నేటి వరకు దేశంలో కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న పాలక ప్రభుత్వాలపై తిరగబడుతూ అనేక కార్మిక చట్టాలకు రూపకల్పన చేసిన చరిత్ర ఏఐటియుసీకి ఉందన్నారు. నేడు అధికారలోకి వచ్చిన నరేంద్రమోడీ ప్రభుత్వం ఆ చట్టాలను కాలరాస్తు కార్మికులకు అన్యాయంచేయడానికి ప్రయత్ని సు_న్నారన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్‌పరం చేస్తున్నారని విమర్శించారు. ఇలాంటి ప్రభుత్వాన్ని తరిమికొట్టెందుకు ఏఐటీయుసి ఉద్యమస్ఫూర్తితో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున పోరాటాలకు కార్మికవర్గం సిద్దం కావాలని వారు పిలుపునిచా్చరు. ఈకార్య క్రమంలో మోక్షేశ్వరుడు, భీమలింగం, స్వాములు, సురేష్, లింగమయ్య పాల్గొన్నారు.

## వైకుంఠం కుటుంబంతోనే ఆలూరు అభివృద్ధి

**: అన్ని కులాల వారికి సమన్యాయం : డేగల హాల్ సర్పంచ్ నీలకంఠ వెల్లడి**



**చిప్పగిరి, అక్టోబర్, 31, ప్రభాతవార్త :** ఆలూరు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ వైకుంఠం దంపతులు జ్యోతి ప్రసాద్ లతో ఆలూరు అభివృద్ధి తో పాటు అన్ని వర్గాలకు కులాలకు సమన్యాయం జరుగుతుందని డేగల హాల్ సర్పంచ్ నీలకంఠ పేర్కొన్నారు. శుక్రవారం చిప్పగిరిలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఆలూరు నియోజకవర్గం లోని దేవరగట్టు మాలమల్లేశ్వర స్వామి చైర్మన్గా కురువ వీర నాగప్పను, వైస్ చైర్మన్ గాలోక్యానాయక్ ను, కమిటీ సభ్యులుగా నేరినికి, తాండ, కొత్తపేట గ్రామస్తులను సభ్యులుగా ఎంపిక చేసి చరిత్రలో గుర్తుండిపోయే విధంగా కమిటీని అన్ని కులాల మతాల వారికి చేశాడని సర్పంచ్ హర్షం వ్యక్తం చేశాడు.రాబోయే రోజులలోవైకుంఠం దంపతులు జ్యోతి శివప్రసాద్ ఆదేశాల మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా తెలుగుదేశం సత్తా ఏమిటో చేసి చూపిస్తామన్నారు. అన్ని గ్రామాల్లో తెలుగుదేశం కైవసం చేసుకుంటుందని జోష్యం చెప్పారు. మాల మల్లేశ్వర స్వామి ఆశీస్సులతో తెలుగుదేశం ఆలూరు నియోజకవర్గం కనివిని ఎరుగని రీతిలో ఊపందుకుంటుందన్నారు . దేవరగట్టు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి కార్యక్రమానికి వెళ్లి టిడిపి ఇన్చార్జ్ వైకుంఠం జ్యోతిని శాలువాతో పూలదండలతో ఘనంగా సత్కరించే సన్మానించినట్లు తెలిపారు. ఆలయ అర్చకులు ఆలూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పల్లె వెంకటేశు, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు,వైకుంఠం అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అనారోగ్యంతో తలారి భీమన్న మృతి

**: తాసిల్దార్ సంతాపం, హార్థిక చేయుత**



**చిప్పగిరి, అక్టోబర్, 31, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన చిప్పగిరి గ్రామానికి చెందిన తలారి భీమన్న (వీఆర్ఏ) (69)అనారోగ్యంతో మృతి చెందాడు. శుక్రవారం చిప్పగిరి తాసిల్దార్ ఇజాజ్ మహమ్మద్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సునీత, సీనియర్ అసిస్టెంట్ రామాంజనేయులు, చిప్పగిరి వీఆర్వో పీఎం గోవింద్ అన్న తదితర సిబ్బందితో కలిసి తలారి భీమన్న మృతదేహానికి పూలమాల ప్రగాఢ సానుభూతిని సంతాపం వ్యక్తం చేశారు. తాసిల్దార్ మాట్లాడుతూ తలారి భీమన్న అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరంగా ఉందన్నారు. ఇతని కుటుంబానికి ప్రభుత్వం నుండి అంత్యక్రియల నిమిత్తం 25 వేల రూపాయలను ఆర్థిక సహాయం అందించినట్లు తెలియజేశారు. అలాగే కుటుంబానికి ప్రభుత్వం తరపున ఏ సహాయం అవసరము అధికారుల దృష్టికి తీసుకెళ్లి వారి కుటుంబానికి ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా ఆదుకునేందుకు తమ వంతుగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. జూనియర్ అసిస్టెంట్ వీరేష్, వాచ్మెన్ బ్రహ్మయ్య, వీఆర్ఏలు హనుమంతు, రవి, తోపాటు గ్రామ పెద్దలు గ్రామస్తులు బంధువులు పాల్గొన్నారు.

## వెల్దుర్తి పిఎస్‌లో సర్దార్ వల్లభాయ్‌పటేల్ 150వ జయంతి వేడుకలు

**వెల్దుర్తి, అక్టోబర్ 31, ప్రభాతవార్త :**



స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సర్దార్ వల్లభాయ్‌పటేల్ 150వ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వెల్దుర్తి ఏఎస్సై బాలక్రిష్ణ ఆధ్వర్యంలో ఎస్సీ బాలుర వసతిగృహం నుంచి ర్యాలీగా బయలుదేరి పోలీస్‌స్టేషన్ వరకు ర్యాలీ చేశారు. పోలీస్‌స్టేషన్‌లో సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి ఏఎస్సై పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం విద్యార్థులతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో పోలీస్‌కానిస్టేబుల్స్, హోంగార్డులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రామికవర్గ శ్రేయస్సు కోసం ఏఐటీయూసీ నిరంతర పోరాటం

**– దేవనకొండలో ఘనంగా ఏఐటీయూసీ 106వ వ్యవస్థాక దినోత్సవం**



**దేవనకొండ, అక్టోబరు 31, ప్రభాతవార్త;** దేశ స్వాతంత్ర్య పోరాటంలో కార్మికవర్గాన్ని చైతన్యం చేసి అగ్రభాగాన నిలబడి బ్రిటీష్ వారిని తరిమికొట్టడంలో కీలక పోరాట భూమిక పోషించిన మొట్టమొదటి భారతదేశ కార్మిక సంఘం ఏఐటీయూసీ మాత్రమేనని ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఎం.నరసారావు, హమాలీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు డి.గోపాల్‌లు పేర్కొన్నారు. శుక్రవారం దేవనకొండ క్రాస్ రోడ్డు టర్నింగ్ వద్ద హమాలీ వర్కర్స్ యూనియన్ కార్యాలయం ముందు ఏఐటీయూసీ 106వ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఐటీయూసీ కార్మిక సంఘం 1920 అక్టోబర్ 31న బొంబాయి నగరంలో ఆవిర్భవించిందన్నారు. సంఘటిత, అసంఘటిత కార్మికుల హక్కుల కోసం నిరంతర ఉద్యమాలు సాగిస్తుందని తెలిపారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం కార్మిక హక్కులు హరించేలా నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చిందన్నారు. ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణను నిలిపి వేయాలన్నారు. ఇప్పుడు 106వ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకుంటుందని తెలిపారు. హమాలీ, ఆటో యూనియన్ నాయకులు గంగన్న, నాగరాజు, రమేష్, వెంకటేష్, రవి, శేఖన్న, పాండు పాల్గొన్నారు.

## మునగ రైతులకు పరిహారం అందించాలి



**కొత్తపల్లె, అక్టోబరు 31, ప్రభాతవార్తః** తుఫాన్‌కు దెబ్బతిన్న మునగ తోటలకు పరిహారం అందించాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ డిమాండ్ చేశారు. ముసలిమడుగు, పెద్ద గుమ్మడాపురం గ్రామాల్లో వర్షాలకు నేలకూలిన మునగతోటలను ఆయన శుక్రవారం పరిశీలించారు. ఇంత నష్టం జరిగినా ఉద్యాన శాఖాధికారులు కన్నెత్తిచూడలేదని మండపడ్డారు. ప్రభుత్వం మునగతోట రైతులను అదుకోకుంటే రైతులతో కలసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి స్వాములు, రైతులు ముర్తుజా, బాబురెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తి గౌరవ ప్రదమైనది

**– డీఈఓ పి.జనార్ధన్‌రెడ్డి**



**గడివేముల, అక్టోబరు31, ప్రభాతవార్త;** సమాజంలో వృత్తులలో కెల్లా ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవ ప్రదమైనదని నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) పి.జనార్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని గడిగరేవుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న శ్రీమతి ధారా పుష్పకుమారి పదవీ విరమణ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా సన్మానించారు. డీఈఓ మాట్లాడుతూ పుష్పకుమారి 36 సంవత్సరాల సుదీర్ఘ ఉపాధ్యాయ వృత్తిలో అంకితభావంతో పనిచేసి విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేశారన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఉపాధ్యాయులు విద్యాబోధన చేసి పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచడానికి కృషి చేయాలన్నారు. డిసెంబర్ 5న పదో తరగతి విద్యార్థులకు వంద రోజుల ప్రణాళిక ప్రారంభమవుతుందని, ఆలోపు సిలబస్ పూర్తి చేసి వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించి మంచి ఉత్తీర్ణత శాతం సాధించాలని ఆయన ఉపాధ్యాయులను కోరారు. గ్రామ సర్పంచ్ బి.ఎస్.రామ్మోహన్‌రెడ్డి, హెచ్ఎం బి.చంద్రావతి, ఏపీటీఎఫ్ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి నగిరి శ్రీనివాసులు, గడివేముల మండల ఎంఈఓలు సుబ్బరామిరెడ్డి, రాజేంద్రప్రసాద్, గడివేముల రిటైర్డ్ ఎంఈఓ ఎన్.విమల వసుంధరదేవి, విద్యాకమిటీ చైర్మన్ గోగుల నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ గోదాప్రసాద్, శ్రీ దుర్గా భోగేశ్వర దేవస్థానం చైర్మన్ కంది శ్రీనివాసులు ప్రసంగించారు. హెచ్ఎంలు పద్మజ, సుబ్బారెడ్డి, దస్తగిరమ్మ, వివిధ పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



**బేతంచెర్ల, అక్టోబరు 31, ప్రభాతవార్తః** రాష్ట్రంలో ఎడతెరిపిలేని వర్షాలతో పాటు మొంథా తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం అన్నిరకాలుగా ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి సుబ్బరాయుడు డిమాండ్ చేశారు. శు క్రవారం రైతుసంఘం ప్రతినిధులతో కలిసి మండలలోని వివిధ గ్రామాల్లో ముంపుకు గురైన పంటలను పరిశీలించారు. ఈసందర్భంగా వర్షపునీటిలో కుళ్లిపోయిన మొక్కజొన్న, ఉల్లిగడ్డ పంటలను పరిశీలించి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మొక్కజొన్న పంటను మద్దతు ధర రూ.2,400లతో కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఆయనతో పాటు రైతు సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## క్రీడలే శక్తి.. బాలికలదే భవిష్యత్..

**: క్రీడల్లో రాణించే వారికి ఉజ్వల భవిష్యత్ ఉంటుంది : మంత్రాలయం సొసైటీ చైర్మన్ ఎన్.రామకృష్ణారెడ్డి**



**మంత్రాలయం, అక్టోబరు31, ప్రభాతవార్త;** క్రీడలే శక్తి... బాలికలదే భవిష్యత్ అని, క్రీడల్లో రాణించే వారికి ఉజ్వల భవిష్యత్ ఉంటుందని మంత్రాలయం సొసైటీ చైర్మన్ ఎన్.రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక విద్యాసాగర్ ప్రభుత్వ హైస్కూల్‌లో ఆరోగ్యం ఆత్మ విశ్వాసం-అభివృద్ధి అనే నినాదంతో బాలికల సమగ్ర అభివృద్ధి అనే కార్యక్రమాన్ని చేపట్టారు. పాఠశాలలో క్రీడా ఉత్సవంలో అండర్-17, అండర్-14 బాలికల కబడ్డీ, ఖోఖో, యోగా, చెస్ పోటీలు, అలాగే అండర్-14 వాలీబాల్ బాలికల పోటీలు విజయవంతంగా నిర్వహించారు. ఈ పోటీలను మంత్రాలయం సొసైటీ చైర్మన్ ఎన్.రామకృష్ణారెడ్డి ప్రారంభించి మాట్లాడారు. బాలికలు క్రీడల్లో ముందుకు రావడం గర్వకారణమన్నారు. క్రీడలు వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుతాయన్నారు. భవిష్యత్ ఛాంపియన్లు ఇలాంటి పాఠశాలల నుంచే వెలువడాలన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రాలయం మండల అధ్యక్షులు గోపాల్‌రెడ్డి, కోసిగి మంలాధ్యక్షులు పల్లెపాడు రామిరెడ్డి, మాజీ పెద్దకడబూరు మండలాధ్యక్షులు బసలదొడ్డి ఈరన్న, కౌతాళం మండలాధ్యక్షులు సురేష్‌నాయుడు, సతీష్‌నాయుడు, క్లస్టర్ ఫోర్ ఇన్‌చార్జి జ్ఞానేష్, చిన్నతుంబలం సొసైటీ చైర్మన్ నరసప్ప, జిల్లా అధికార ప్రతినిధి చావిడి వెంకటేష్, మాలపల్లి లక్ష్మన్న, నరసింహులు, వేమిరెడ్డి, చంద్ర, పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ 151వ జయంతి



**హొళగుంద, అక్టోబరు 31, ప్రభాతవార్త;** ఐక్యత దినోత్సవం కార్యక్మంలో భాగంగా ర్టా మొదటి హోం శాఖ మంత్రి ఉక్కుమనిషిగా పేరుగాంచిన సర్దార్ వల్లభాయ్‌పటేల్ 151వ జయంతి వేడుకలను స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ దిలీప్‌కుమార్, గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని నిర్వహించి ఏక్తా దివాస్ ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మొక్కలను నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలను భారతదేశ వ్యాప్తంగా ఐక్యత దినోత్సవంతో నిర్వహించుకోవడం హర్షించదగ్గ విషయమన్నారు. భారతదేశంలో 500కు పైగా రకరకాల సంస్థలతో చిన్నాభిన్నమైన వ్యవస్థలో సర్దార్ వల్లభాయ్ పటేల్ అన్ని సంస్థలను ఏకతాటిపైకి తెచ్చి భారతదేశ ఐక్యతను యావత్ ప్రపంచానికి చాటి చెప్పడం జరిగిందన్నారు. దేశ అభివృద్ధికి పాటుపడాలని తెలియజేశారు. సచివాలయ ఉద్యోగులు, కానిస్టేబుళ్లు, యువకులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలపై న్యాయవాదుల అవగాహన ర్యాలీ



**బనగానపల్లె, అక్టోబరు 31, ప్రభాతవార్తః** బనగానపల్లె మండల లీగల్ సర్వీసు కమిటీ ఆధ్వర్యంలో జడ్జీ ఎస్ ప్రతిమ అదేశాల మేరకు జూనియర్ సివిల్ జడ్జీ కోర్టులో శుక్రవారం రోడ్డుప్రమాదాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఇటీవల కర్నూలు వద్దప్రైవేట్ ట్రావెల్స్ అగ్నిప్రమాదానికి గురై 19 మంది ప్రయాణికులు మృత్యువాత పడిన నేపథ్యంలో భవిష్యత్తులో అలాంటి ప్రమాదాలు జరగకుండా వాహనదారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై న్యాయవాదులు, కక్షిదారులు, కోర్టు సిబ్బంది స్థానిక కోర్టు నుంచి పెట్రోల్ బంకు కూడలి వరకు ప్లేకార్డులు ప్రదర్శిస్తు అవగాహన ర్యాలీనిర్వహించారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమాలు పాటిస్తు సురక్షితమైన డ్రైవింగ్ ద్వారా రోడ్డు ప్రమాదాలు నివారించాలని మహిళా న్యాయవాది తులసీశ్వరమ్మ అన్నారు. వాహనాల్లో వెళ్లెటప్పుడు హెల్మెంట్ ధరించడం, సీటుబెల్టు పెట్టుకోవడం, మద్యం సేవించి వాహనాలు నడపకపోవడం, వేగపరిమితిని పాటించా లన్నారు. సూపరింటెండెంట్ విజయలక్ష్మీ, లీగల్‌సెల్ కమిటీ స్టాఫ్ ఉమా మహేశ్వరీ, రేణుకా, మండల లీగల్‌సర్వీసెస్ కమిటీ సభ్యులు న్యాయవాదులు నరసింహారెడ్డి, అల్లావుద్దిన్, ముజహార్ వుశేన్, సీనియర్ న్యాయవాదులు శ్రీనివాస మూర్తి, అజాం వుశేన్, యురాజశేఖర్, అఖీల్, దౌలత్‌ఖాన్, మహబూబ్ బాష పాల్గొన్నారు.

## రాజకీయ జోక్యం లేకుండా పేదలకు ఇళ్లస్థలాలు ఇవ్వాలి

**–సిపిఐ**



**వెల్దుర్తి, అక్టోబర్ 31, ప్రభాతవార్త :** రాజకీయ జోక్యం లేకుండా అర్హులైన నిరుపేదవాళ్లకు ఇళ్లస్థలాలు పంపిణీ చేయాలని సిపిఐ మండల కార్యదర్శి టి.క్రిష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.స్థానిక సిపిఐ కార్యాలయంలో శుక్రవారం ఆయన సిపిఐ అనుబంధ సంఘాల నాయకులతో కలిసి సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ ధరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి గ్రామాల్లో 3 సెంట్లు,పట్టణాల్లో 2 సెంట్ల స్థలాన్ని గత ప్రభుత్వం ఇచ్చిన విధంగా కొండ గుట్టల్లో కాకుండా అందరికి అనువైన స్థలాల్లో ఇళ్లస్థలాలు ఇచ్చి పట్టాలను పంపిణీ చేయాలన్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం ఇంటి నిర్మాణానికి రూ.5లక్షల రుపాయలు తక్షణమే ఇవ్వాలన్నారు. సిపిఐ నాయకులు చిన్నమాదులు, శివ, చిన్నవ్యాపరస్తుల సంఘం నాయకులు రామాంజనేయులు, అనిల్, మహిళలు పాల్గొన్నారు.

## వెల్దుర్తిలో డిగ్రీ కళాశాలను ఏర్పాటుచేయాలి-ఏఐఎస్ఎఫ్



**వెల్దుర్తి, అక్టోబర్ 31, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన వెల్దుర్తిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటుచేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి.సోమన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.స్థానిక జూనియర్ కళాశాల ఆవరణలో శుక్రవారం ఆయన ఏఐఎస్ఎఫ్ వెల్దుర్తి మండల సమితి ఆధ్వర్యంలో నవంబర్10న కర్నూలులో నిర్వహించే బస్సు జాతా సదస్సు పోస్టర్‌ను ఆయన వారితో కలిసి విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రమైన వెల్దుర్తికి ఒకవైపు కర్నూలు,మరొక వైపున డోన్ ఉంది.వెల్దుర్తి,క్రిష్ణగిరి మండలాల విద్యార్థులు వెల్దుర్తిలో ఇంటర్ పూర్తయ్యాక పట్టణాలకు వెళ్లాల్సి వస్తుంది.దీంతో విద్యార్థులు,వారి తల్లితం డ్రులకు భారం అవుతుంది.ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు స్పందించి డిగ్రీ కళాశాలను ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు.ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి విద్యారంగ సమస్యలపై ఇచ్చాపురం నుంచి హిందుపురం వరకు చేపట్టిన ఈ బస్సు జాతా యాత్ర కర్నూలుకు వస్తున్న సందర్భంగా విద్యార్థులంతా ఎక్కువ సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు శ్రావణ్, అభిరాం, గోపి, వంశీ, క్రిష్ణ, చరణ్, హేమంత్,నందు,రిషి తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటియుసి 105వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**వెల్దుర్తి, అక్టోబర్ 31, ప్రభాతవార్త :**

మండల కేంద్రమైన 105వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు శుక్రవారం జిల్లా,మండల నాయకులు ఏఐటియుసి అనుబంధ సంఘాల నాయకులతో కలిసి నిర్వహించారు.జిల్లా,మండల నాయకులు పాతబసా్టండ్‌లో స్థూపం,ఏఐటియుసి కార్యాలయంలో జెండాను ఎగురవేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులకై చాలా ఏళ్లుగా పోరాటం చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా,మండల నాయకులు నాగమద్దయ్య,యేసయ్య,గిరి,మాధవస్వామి పాల్గొన్నారు.

## శ్రీచౌడేశ్వరీదేవి ఆలయ అభివృద్ధికి రూ.3.50 లక్షలు విరాళం



**బనగానపల్లె, అక్టోబరు 31, ప్రభాతవార్తః** మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీచౌడేశ్వరీ అమ్మవారి దేవస్థానం అభివృద్ధికి బెంగుళూరు వాస్తవ్యులు కె ఎస్ రమేష్ వారి కుటుంబ సభ్యులు ఆలయ అభివృద్ధికి రూ.3.50 లక్షలు అభివృద్ధి చైర్మన్ పివి కుమార్‌రెడ్డి సమక్షంలో ఆలయ అర్చక వేదపండితులకు అందజేశారు. దాతలకు ఆలయ మర్యాదలతో సత్కరించి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా జాతీయ ఐక్యతా దినోత్సవం



**బనగానపల్లె, అక్టోబరు 31, ప్రభాతవార్తః** బనగానపల్లె పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎస్ లలిత అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ భారతదేశం యొక్క ప్రధాన బలమైన వైవిధ్యంలో ఐక్యత గురించి విషదీకరించారు. భారతదేశ స్వాతంత్ర్యం తరువాత దేశ సమైక్యతకోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ 562 సంస్థనాలకు భారత రాజ్యాంగ ఏకీకృతం చేసినవిధానాన్ని స్మరించారు. ఆయన ధైర్యసాహసాలు, ధృడసంకల్పం వల్లే దేశం ఒకటిగా నిలిచిందన్నారు. మతం, భాషా,ప్రాంతం అనే తేడాలు లేకుండా మనమంతా భారతీయులం అని జాతీయ సమైక్యతను కాపాడడం జాతీయ కర్తవ్యమని విద్యార్థులకు పిలుపునిచ్చారు. జాతీయ ఐక్యత, పరస్పర గౌరవం మనదేశ అభివృద్ధికి పునాది అని ఆమె పేర్కొన్నారు. డా.ఎస్ మహమ్మద్ గౌస్ మాట్లాడుతూ జాతీయ ఐక్యత ప్రాధాన్యతను వివరించి సర్దార్ పటేల్ దేశసేవలను స్మరించారు. విద్యార్థులు దేశ సమగ్రత్తను కాపాడే బాధ్యతాయుత పౌరులుగా ఉండాలని ఆయన సూచించారు. డా.కె బడేసాహెబ్ జాతీయ ఐక్యత దినోత్సవం యొక్క ప్రాధాన్యతను వివరించారు. ఆయన మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషితో బనగానపల్లె సహా హైదరాబాద్ రాష్ట్రం భారతదేశంలో విలీనం అయిందని ఆ సమైక్యత దేశ చరిత్రలో ఒక ముఖ్యమైన గతమనిపేర్కొన్నారు. ఈకార్యక్రమంలో డా.సీతమ్మ, కౌసల్యదేవి, ఉమామహేశ్వరరెడ్డి, ఫాతిమా, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొని చివరగా ఐక్యతా ప్రమాణం చేసి జాతీయగీతంతో ఈకార్యక్రమం ముగిసింది.

## రాష్ట్రస్థాయి కుస్తీపోటీల్లో రుద్రవరం ఆదర్శపాఠశాల విద్యార్థిని ప్రతిభ



**రుద్రవరం,అక్టోబరు 31, ప్రభాతవార్తః** విజయవాడలో ఈనెల 21, 22, 23 తేదిల్లో జరిగిన రాష్ట్రస్థాయి కుస్తీ పోటీల్లో రుద్రవరం ఆదర్శపాఠశాల అండ్ జూనియర్ కళాశాల విద్యార్థిని ఐ మహేశ్వరీ అద్భుత ప్రతిభ కనబరిచి బ్రాంచ్ మెడల్ సాధించినట్లు ప్రిన్సిపాల్ సంగేపు నాగేశ్వర్‌రావు శుక్రవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు క్రీడల్లో రాష్ట్రస్థాయి ప్రతిభ కనబరచడం మాకు గర్వకారణమన్నారు. జేడి తెహారా సుల్తానా, జిల్లా విద్యాధికారి జనార్థన్ రెడ్డి, శంకర్ ప్రసాద్, మండల విద్యాశాఖాధికారులు అందరికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ విజయానికి కృషిచేసిన ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాసులుకు ఉపాధ్యాయ బృందం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈవిదా ్యర్థినిని ఉపాధ్యాయ బృందంతో సహా విద్యార్థులు ఆనందంతో అభినందించారు.

## ఆరోగ్య విద్యలో భాగంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం



**నందికొట్కూరు,అక్టోబరు 31,ప్రభాతవార్త:** ఆరోగ్య విద్యలో భాగంగా విద్యార్థినీ విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం మండల పరిధిలోని కొణిదేల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్తానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్‌వైజర్ శివగౌరి ఆధ్వర్యంలో విద్యార్థులకు పరిశుభ్రత, అంటు వ్యాధులు, వర్షాల ద్వారా వచ్చే సీజినల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. అలాగే వ్యక్తగత పరిశుభ్రతలో ముఖ్యంగా హ్యాండ్ వాష్ మరియు పౌష్టికాహారం పై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెల్త్ ఒకేషనల్ టీచర్ శాఖీరా,నర్స్ లక్ష్మి, ఆశావర్కర్ సావిత్రి పాల్గొన్నారు. అనంతరం పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు వెళ్ళి వివిధ విభాగాల వసతులు పరిశీలించారు. వాటి పనితీరును విద్యార్థులకు స్టాఫ్‌నర్స్ భువనేశ్వరి వివరించారు.

# డ్వామా సాంకేతిక సహాయకులు నిరసన..!

: వేతనాలు చెల్లించాలంటూ డ్వామ పీడీకి వినతి..





**కోసిగి, అక్టోబరు 31, ప్రభాతవార్త :** జిల్లా డ్వామా సాంకేతిక సహాయకులు(టిఎ)లు తమకు వేతనాలను వెంటనే మంజూరు చేయాలని కోరుతూ జిల్లా డ్వామ కార్యాలయం ముందు నిరసన చేపట్టారు.. శుక్రవారం జిల్లా టెక్నికల్ అసిస్టెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమస్యలను పరిష్కారించాలనికోరుతూ డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ వెంకటరమణయ్యకు వినతి పత్రం అందించారు.. జిల్లా టీఏ అసోసియేషన్ అధ్యక్షులు తిరుమలేష్, నాగ మల్లేశ్వరి, ఆనంద్‌ల నేతృత్వంలో జిల్లాలోని టెక్నికల్ అసిస్టెంట్‌లు నిరసన చేపట్టారు.. క్షేత్రస్థాయిలో పనిచేస్తూన్న తాము పై అధికారుల ఆదేశాలకు అనుగుణంగా అనేక ఒత్తిడిలకు తట్టుకుని పనిచేస్తున్న తమకు కొన్ని నెలల నుండి వేతనాలు అందడంలేదన్నారు..ముఖ్యంగా జూన్ నుండి సెప్టెంబర్ వరకు జీతాలు రాకపోవడంతో తమ కుటుంబాలను పోషించుకోవడం కష్టతరంగా మారిందన్నారు..అంతేకాకా రోజులు గడవడం కూడా కష్టంగా ఉందని ఆవేదన వ్యక్తం చేసారు..ఇదే డ్వామా సంస్థలో తమ తోటిఉద్యోగులైన ఎఫ్ఏ, సీఓ, ఈసీ, జేఈ, ఏపివో, ఏపిడి, సీడీసీఎల్ఆర్‌సి, యంటిసీ, ప్లాన్‌టేషన్ మేనేజర్, సూపర్‌వైజర్లు మొదలైన క్యాడర్లకు చెందిన సిబ్బందికి అడ్మిట్ నుండి సకాలంలో జీతాలను చెల్లిస్తున్నారని తెలిపారు..అయితే సకాలంలో తమకు జీతాలు రాకపోవడంతో పలు ఇబ్బందులకు గురవుతూ మానిసిక క్షభ చెందుతున్నామనా న్నరు. .కావున ఇతర కేడర్ల మాదిరే తమకు కూడా అడ్మిట్ నుండి జీతాలను చెల్లించి తమ కుటుంబాలను ఆదుకోవాలని వారు కోరారు.. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ అసోసియేషన్ నాయకులు శామల, ఆనంద్‌రాజు, రామాంజినేయులు, శివరాజ్, లక్ష్మణ్‌నాయక్, మల్లన్న, తదితరులు పాల్గొన్నారు..

## నెహ్రూనగర్‌లో పొలం బడి



**పగిడ్యాల, అక్టోబర్ 31,ప్రభాతవార్త :** పగిడ్యాల మండలం నెహ్రూనగర్‌లో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఐఎన్‌డి జీపిపి పొలంబడి మొక్కజొన్న పంటలో క్షేత్ర దినోత్సవం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి డి.మురళీధర్ ఐఎన్‌డి జీపిపి పొలంబడి గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ సిబ్బంది, ఇండ్ గ్యాస్ పొలంబడి రైతులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలు గాలికి పార్టి కార్యాలయాల స్థలం కోసం రచ్చరంబోలా

: బైకాట్ చేసిన తెలుగు తమ్ముళ్లు

**నంద్యాల, అక్టోబరు 31, ప్రభాతవార్త ప్రతినిధి :**



మంచి పాలన అందించి తమ సమస్యలను పరిష్కారిస్తారని ప్రజలు ఎంతో నమ్మకముతో ఓట్లు వేసి గెలిపిస్తే అక్కడ ప్రతి మున్సుపల్ సమావేషములో ప్రజల సమస్యలు గాలికి వదలి వారి వారి పార్టి కార్యాలయాలు నిర్మించుకోవడానిక నాడు వైసిపి నేడు తెలుగు దేశం కౌన్సిలర్లు పట్టు పట్టుతూ సభలో రచ్చ రంబోలా అనే విదముగా తయారు అయారు.నంద్యాల మున్సుపల్ సమావేషము నెల కు ఒక మారు సమావేషము అవుతుంది. అయితేఇక్కడ ప్రజల సమస్యల కోసం పేరు మాత్రమే కాని ఇక్కడ జరిగేది అంతా వారివారి స్వలాభము కోసం చేస్తున్నారని ప్రజలు ఛీకొట్టుతున్నారు పార్టి కార్యాలయం నిర్మాణము కోసం స్థలము కేటాయించాలని నాడు వైసిపి నేడు తెలుగుదేశం రచ్చ రంబోలా రేపారు. చివరకు తెలుగు దేశం సభ్యులు సభను బైకాటన చేశారు.

## మహానందిలో బీసీ పూజలు

**మహానంది, అక్టోబరు 31, ప్రభాతవార్తః**



మహానందీశ్వరుని సన్నిధిలో రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి సోదరుడు బనగానపల్లె మాజీ సర్పంచ్ బీసీ రామిరెడ్డి పూజలు నిర వ్హించారు. శుక్రవారం స్వామివారి దర్శనానికి వచ్చిన ఆయనకు ఆలయ ముఖమండపం వద్ద ఈవో శ్రీనివాసరెడ్డి, అర్చకులు స్వాగతం పలికారు. ముందుగా కామేశ్వరీదేవి సహిత మహానందీశ్వరస్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అనవాయితీ ప్రకారం కళ్యాణమండపంలో వేదపండితులు నాగేశ్వరశర్మ, శాంతారామ్ బట్ వేదమంత్రోత్సరణ మధ్య శాలువ కప్పి స్వామివారి చిత్రపటంతో పాటు ప్రసాదాలు అందజేశారు. ఆయన వెంట ఏఈవో మధు, సూపరింటెండెంట్ శశిధర్‌రెడ్డి తదితరులున్నారు.

## కల్తీ మద్యానికి చెక్ పెట్టెందుకే ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్

- ఎక్సైజ్ సిఐ



**ఆళ్లగడ్డ, అక్టోబరు 31, ప్రభాతవార్తః** కల్తీ మద్యానికి చెక్ పెట్టెందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏపీ సురక్షయాప్‌ను తీసుకువచ్చిందని ఆళ్లగడ్డ ఎక్సైజ్ సిఐ వై విజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం ఆళ్లగడ్డ ఎక్సైజ్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కల్తీ మద్యం నియంత్రించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఇందులో భాగంగా ఏపీ సురక్షయాప్‌ను తీసుకువచ్చిందన్నారు. యాప్ డౌన్‌లోడ్ చేసుకొని ఏవరైనా మద్యం వివరాలు తెలుసుకోవచ్చన్నారు. మద్యం ఎక్కడ తయారు చేశారు, పరిణామం ఎంత, ధర ఎంత, కంపెనీపేరు, ఏ మద్యం దుకాణంలో విక్రయించారు అన్ని వివరాలు తెలుసుకోవచ్చని తెలిపారు. అదేవిధంగా మద్యం దుకాణదారులు కూడ ప్రతి మద్యం బాటిల్‌ను స్కాన్ చేసి విక్రయించాలన్నారు. బెల్టుషాపుల నిరూ ్మలన దిశగా ఎక్సైజ్ అధికారుల అన్నిచర్యలు చేపట్టారని తెలిపారు. మద్యం దుకాణాల్లో నకిలీ మద్యం విక్రయిస్తున్నట్లు రుజువైతే సీజ్ చేస్తామన్నారు. ఎక్కడైనా కల్తీమద్యం విక్రయించినట్లు, సారా తయారుచేస్తున్నట్లు, డ్రగ్స్ గంజాయి తదితర నిషేధిత మత్తుపదార్థాలు విక్రయిస్తున్నట్లు తెలిస్తే 9440902587 నంబర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

## అడవులను రక్షించాలి...డిఆర్వో

**మహానంది, అక్టోబరు 31, ప్రభాతవార్తః**



ప్రతిఒక్కరు అడవులను రక్షించాలని డిప్యూటి రేంజ్ అధికారి హైమావతి పేర్కొన్నారు. శుక్రవారం మహానంది మండలం అబ్బీపురం గ్రామ వన సంరక్షణ సమితి అధ్యక్షులుగా లక్ష్మయ్యను, ఉపాధ్యక్షులుగా నాగమణిని, సమితి సభ్యులను ఏకగ్రీవంగా ఎను ్నకున్నారు. ఈకార్యక్రమంలో ఎఫ్ ఎస్ ఓ రామకృష్ణ, ఎఫ్ బి ఓ రాణా ప్రతాప్, శ్రీనివాసులు, పరమేశ్వరీ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు



**నందికొట్కూరు,అక్టోబరు 31,ప్రభాతవార్త:** భారత ఉపప్రధాన మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సంధర్భంగా జాతీయ ఐక్యత దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి, మున్సిపల్ కమీషనర్ ఎస్.బేబి ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి పటేల్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. వారు మాట్లాడుతు పటేల్ సేవలను స్మరించుకుంటు ఆయన దేశ సమైఖ్యతకు ఆయన చేసిన కృషిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. కౌన్సిలర్‌లాలు వరప్రసాద్, మున్సిపల్ మేనేజర్ సుహ్రాలత, డిఈఈ నాసిర్, ఏఈ దినేష్‌కుమార్‌రెడ్డి, ఆర్.ఓ.మధుసూధన్‌బాబు, అనిల్, కన్న, బిజెపి నాయకులు వెంకట్, డాక్టర్. మురళీధర్‌రెడ్డి, ఎబివిపి నాయకులు యుగంధర్ పాల్గొన్నారు.

## రాయలసీమ విశ్వవిద్యాలయ స్నాతకోత్సవ నిర్వహణ అందరు సమన్వయంతో పనిచేయాలి

**కర్నూలు విద్య, అక్టోబరు 31, ప్రభాతవార్తః**



నవంబరు 12న నిర్వహించనున్న రాయలసీమ స్నాతకోత్సవ (కాన్వకేషన్) నిర్వహణకు అందరు సమన్వయంతో పనిచేయాలని విసి ఆచార్య వి వెంకటబసవరావు పిలుపునిచ్చారు. స్నాతకోత్సవ ఏర్పాట్ల గురించి వీసీ కాన్ఫరెన్స్‌హాల్‌లో వివిధ కమిటీ కన్వీనర్ల సభ్యులతో ఆయన శుక్రవారం సమీక్ష నిర్వహించారు. స్నాతకోత్సవ నిర్వహణలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా తగిన ప్రణాళికలు రూపొందించుకోవాలని అధికారులకు సూచించారు. పీజీ కోర్సుల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బంగారు పతకాలు, పీహెచ్‌డి డిగ్రీలు ప్రదానానికి తగిన కార్యచరణ సిద్ధం చేయాలన్నారు. సీనియర్ అధ్యాపకుల మార్గదర్శనంలో వేదిక ఏర్పాట్లతో పాటు అతిదుల స్వాగత సత్కారాలకు ఏర్పాట్లు చేయాల్సిందిగా ఆయన సూచించారు. రాజ్‌భవన్ అధికారులతో పాటు జిల్లా యంత్రాంగంతో సమన్వయంచేసుకుంటూ స్నాతకోత్సవ ఏర్పాట్లు త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులకు వీసీ సూచించారు. సమావేశంలో వర్శిటి రెక్టార్ ఆచార్య ఎన్‌టికె నాయక్, రిజిస్ట్రార్ డా.బి విజయ్‌కుమార్ నాయుడు, యూనివర్శిటి కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సివి కృష్ణారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య ఎన్ నరసింహులు, సిడిసి మరియు పరీక్షల విభాగ డీన్ ఆచార్య పివి సుందరానంద్ తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏఐటియుసి 106వ ఆవిర్భావ వేడుకలు

**కోడుమూరు,అక్టోబర్ 31, ప్రభాతవార్త ః**



స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో శుక్రవారం 106వ ఏఐటియుసి ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా తాలుకా ఏఐటియుసి తాలుకా అధ్యక్షుడు ఎం.చిన్న రాముడు యూనియన్ కార్యాలయం ఎదుట ఎర్ర జెండాను ఎగురవేశారు. అదే విధంగా ఇంద్రజిత్తు కాలని,ఆటో కార్మిక సంఘం కార్యాలయాల ఎదుట కూడా ఎర్ర జెండాలను మండల సిపిఐ కార్యదర్శి హమాలి రాజు,పట్టణ సిపిఐ అధ్యక్షులు శేషుకుమార్లు ఎర్రజెండాలను ఎగుర వేశారు. అనంతరం కమ్యూనిస్టు సోదరులు సిపిఐ పార్టీ వర్ధిల్లాలి అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. అదే విధంగా సి.బెళగల్,గూడూరు మండల్లాలో కూడా ఏఐటియుసి ఆవిర్భావ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమాలల్లో సిపిఐ అనుబంధ సంస్థ ప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు ధూళ్లభాస్కర్, శ్రీరాములగౌడ్, మధు,బజారి, విశ్వనాథ్, రంగస్వామి, రామాంజినేయులు,ఈశ్వరయ్య ఆచారి, లక్ష్మన్న, ఖల్‌నాయక్, గడ్డం భాష, మంగళి సురేష్ పాల్గొన్నారు.

## ఘనంగా ఏఐటియుసి 105వ ఆవిర్భావ దినోత్సవం



**ఆస్పరి,అక్టోబరు 31,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఆస్పరిలో ఏఐటియుసీ 105వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.శుక్రవారం ఆస్పరి, కైరుప్పల గ్రామంలో ఏఐటియుసీ సిపిఐ మండల కార్యదర్శి విరుపాక్షి, ఏఐటియుసీ తాలుకా అధ్యక్షులు ఎం.కృష్ణ మూర్తి జెండాను ఎగురవేశారు. వారు మాట్లాడుతు ఏఐటియుసీ 1920 అక్టోబరు 31న ముంబై నగరంలో ఆవిర్భవించిందని, భారత దేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని పోరాడిన ఏకైక కార్మీక సంఘం. బ్రిటిష్ వాళ్ళని దేశం నుండి తరిమి కొట్టడంతో కీలక పాత్ర పోషించిందన్నారు. ఎనిమిది పని గంటల పసని దినాల కోసం, కార్మీక చట్టాలు సాధించడంలో అలుపు ఎరగని పోరాటం చేసిందని వారు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానలను వ్యతిరేకించాలని పిలుపు నిచ్చారు. నాయకులు రమేష్, హనుమంతు, చంద్రశేఖర్, ఉరుకుందప్ప, బ్రహ్మయ్య, ఈశ్వర్,పరమేష్, శ్రీను, గోపాలు పాల్గొన్నారు.

## పులుల సంరక్షణకే అత్యంత ప్రాధాన్యత

- ఎఫ్‌డిపిటి పి విజయ్‌కుమార్



**రుద్రవరం, అక్టోబరు 31, ప్రభాతవార్తః** ఫీల్డ్ డైరెక్టర్ ప్రాజెక్టు టైగర్ (ఎఫ్‌డిపిటి)గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం పి విజయ్‌కుమార్ మొట్టమొదటిసారిగా రుద్రవరం రేంజ్‌లో శుక్రవారం పర్యటించారు. రుద్రవరం పరిధిలో ఉన్న పరిస్థితులను అటవీ సంరక్షణ చర్యలను సమీక్షించేందుకు ఆయన పర్యటన చేపట్టారు. ఆయన రుద్రవరం ఇతర వర్కు సీనియర్ అధికారులతో కలిసి రుద్రవరం పరిధిలోని పనులు, అహోబిలం వైపు గల ప్రాంతాల అటవీసంరక్షణ తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుద్రవరం రేంజ్ చాల ఏళ్లుగా నల్లమల అడవుల్లో ఎర్రచందనం కలిగిన ఏరియాల్లో ఒకే ఒకరేంజ్ రుద్రవరం రేంజ్ అని మంచి వన్యప్రాణులు అవాసాలున్న ప్రదేశం అన్నారు. రుద్రవరం వంటి ప్రదేశాల్లో ప్రొటెక్షన్ మెరుగుపరచాలని ఇందుకోసం క్షేత్రస్థాయి అధికారుల నుండి డిపూ ్యటి డైరెక్టర్ వరకు అందరిని సమన్వయం చేయాలన్నారు. అడవిపైదాడి చేసి పోచింగ్‌చేసి జంతువులను చంపడం వంటి కార్యకలాపాలకు పాల్పదేవాటిపై కఠినచర్యలు తీసుకుంటామన్నారు. పోచింగ్‌ను అరికట్టడానికి టెక్నాలజీని, డ్రోన్లను ఉపయోగించనున్నట్లు కొత్త టెక్నాలజీతో పాటు ఇంటలిజెన్సీను పెంచనున్నట్లు తెలిపారు. కొండల్లో సాయుధ దళాలను రంగంలోకి దించుతామని ఎటువంటి నేరాలు జరిగినా తక్షణమే చట్టపరమైన చర్యలుంటాయని స్పష్టం చేశారు. సిబ్బందితో సహకరించనివారిపై చర్యలు తప్పవన్నారు. చిన్న స్థాయిలో, గ్రామస్థాయిలో వివిధశాఖలకు చెందిన నాయకులను కూడ అడవి, వన్య ప్రాణులకు సంబంధం చిన నేరాలపై దృష్టిపెట్టాలని కోరారు. అడవులు, వన్యప్రాణుల సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని అడవులపై అక్రమ కార్యకలాపాలకు పాల్పదేవారిపై కఠినచర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం స్థానిక అటవీక్షేత్రాధికారి కార్యాలయ అవరణలో ఏర్పాటుచేసిన సీఏఎంపిఏ స్కీం కింద ప్రభుత్వం ఏర్పాటు చేసిన నర్సరీలో 1,02,600 మొక్కలు వేప, ఈప్ప, జుట్టేగు, నారేపి, నేరెడు, ఎ ర్రచందనం మొక్కలు పరిశీలించి ప్రైమరీ బెడ్‌లను ఏర్పాటుచేసుకోవాలని సిబ్బందికి సూచనలిచ్చారు. ఆయన వెంట సబ్ డిఎఫ్ఓ శ్రీనివాసరెడ్డి, అటవీక్షేత్రాధికారి ముర్తుజావలి, ఫారెస్టు సిబ్బంది ఉన్నారు.

## షిరిడి బాబా,శివసాయి కృష్ణ బీఈడీ కాలేజీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

**నందికొట్కూరు, అక్టోబరు 31, ప్రభాతవార్త :**

పట్టణలలో ఉన్న షిరిడి బాబా మరియు శివసాయికృష్ణ బీఈడీ కాలేజీలలో అక్రమాలకు పాల్పదుతన్న యాజమాన్యంపై వెంటనే చర్యలు తీసుకోవాలని పిడిఎస్‌యు నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం కళాశాలల వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సంధర్భంగా పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి ఆది మాట్లాడుతు గత ఎనిమిది సంవత్సరాల నుంచి ఎటువంటి బిల్డింగులు కాని విద్యార్థులు లేకుడా ఇక్కడి అడ్రస్సుతో కాలేజీ పర్మిషన్ తీసుకొని కర్నూలు కాలేజీ నిర్వహిస్తూ ఇతర ప్రాంతాలలైన ఒరిస్సా, బీహార్, రాష్ట్రాల నుంచి విద్యార్థులను తీసుకొని వచ్చి అడ్మిషన్లు చేసుకొని ఈ రాష్ట్రంలో చదువుతున్న విద్యార్థులకు సీట్లు అయిపోయాయని చెప్పి వేలకు వేలు ఫీజులు వసూలు చేసుకుంటూ అక్రమాలకు పాల్పదుతు ఇక్కడి విద్యార్థులకు విద్యను దూరం చేస్తున్న కాలేజీ యాజమాన్యంపై జిల్లా ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో యూనివర్శిటీని ముట్టడి చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు నాయకులు జగదీష్, శ్యాంనాయక్, అంజి, శివాజి, రాజు తదితరులు పాల్గొన్నారు,

## జపమాల ప్రార్థన మానవళికి ఓ వరం

- ఘనంగా జపమాల మాత ముగింపు వేడుకలు - రెవరెండ్ ఫాదర్ గొడుగూరు ప్రవీణ్‌కుమార్

**ఆదోనిలీగల్, అక్టోబరు31, ప్రభాతవార్త;**



ప్రపంచ కతోలిక క్రైస్తవులకు జపమాల ప్రార్థన కీలకమైనదని, ఆ జపమాలను జపించడం ద్వారా ప్రభువుకు మనం దగ్గరవుతామని పట్టణంలోని మండిగిరి కతోలిక విచారణ గురువు, డీన్ రెవరెండ్ ఫాదర్ గొడుగునూరు ప్రవీణ్‌కుమార్, సెయింట్ అంతోని అనాథాశ్రమ కరస్పాండెంట్ రెవరెండ్ ఫాదర్ మమ్మడి ప్రవీణ్‌లు అన్నారు. శుక్రవారం మండిగిరి బాలయేసు చర్చిలో జపమాల మాత (మరియమాత) ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంవత్సరంలో అక్టోబర్ మాసం జపమాల మాతకు అంకితమైన మాసమని చెప్పారు. ప్రపంచ కతోలిక పోప్ లియో ఆదేశాల మేరకు ఈ వేడుకలు ప్రపంచమంతా క్రైస్తవులు కొనియాడుతున్నారన్నారు. మరియతల్లి ఒసగిన ఈ జపమాల మానవాళికి ఆయుధం లాంటిదన్నారు. ఈ జపమాలను జపించడంతో మనం క్రీస్తు ప్రభువుకు దగ్గరవుతామన్నారు. ప్రతిఒక్కరూ విశ్వాసంతో ప్రార్థించాలన్నారు. ఆధ్యాత్మిక శక్తి మానవాళికి ఎంతో అవసరమన్నారు. ముందుగా మరియతల్లి స్వరూపంతో చర్చి చుట్టూ ప్రదక్షిణలు చేశారు. అనంతరం దివ్య బలిపూజను సమర్పించారు. అధిక సంఖ్యలో క్రైస్తవులు పాల్గొన్నారు. హాజరైన భక్తులకు భోజన వసతులు కల్పించారు.





## జొన్నగిరిలో పడకేసిన పారిశుధ్యం.. భరించలేని ధుర్గంధం..



**తుగ్గలి, అక్టోబరు 31,ప్రభాతవార్త:** మండల పరిధిలోని జొన్నగిరి గ్రామంలో పారిశుధ్యం పడకేయడంతో భరించలేని ధుర్గంధంతో అల్లాడి పోతున్నామని స్థానికులు తెలిపారు. గ్రామంలో ఉన్న చెరువుకట్ట వద్ద ఇళ్ళ మధ్యలో ఉన్న డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది.డ్రైనేజీ వర్షపు నీరు ప్రవహించేందుకు ప్రధాన రహాదారి అడ్డు ఉండడంతో మురుగునీరు ప్రవహించక ఇళ్ళ మధ్యనే డ్రైనేజీలో తిష్టవేసి ధుర్వాసన వెధజల్లుతున్నదని స్థానికులు వాపోతున్నారు. ఇంత జరగుతున్న అధికారులు కానీ ప్రజా ప్రతినిధులుగాని ఏమాత్రం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఇళ్ళలో ఉండడానికి సాధ్యం కావడంలేదని, అంతేకాక దోమలు విపరీతంగా పెరిగిపోయాయని స్థానికులు తెలిపారు. ఒక వైపు చెరువు కట్ట వద్ద చెత్తచెదారం పిచ్చిమొక్కలు పెరగడంతో విషపురుగులు విపరీతంగా తిరుగుతున్నాయని వారు ఆంధోళన చెందుతున్నారు. కావున ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పంధించి వెంటనే సమస్యను పరిష్కారించాలని వారు స్థానికులు కోరారు.

## వైయస్సార్ నగర్‌లో శర వేగంగా రోడ్డు పనులు



**నంద్యాల హాస్పటల్,అక్టోబరు 31,ప్రభాతవార్త:** పట్టణంలోని 38వ వార్డులోని వైయస్సార్ నగర్ నందు ఇటీవలే రోడ్లు వేసేందుకు రాష్ట్ర న్యాయశాఖ మరియు ముస్లీం మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ భూమి చేశారు. దీంతో శుక్రవారం రోడ్డు పనులు శరవేగంగా ప్రారంభమయ్యాయి. స్థానిక టిడిపి ఇన్‌చార్జ్ బుగ్గరాముడు మాట్లాడుతు గతంలో ఎన్నడు లేని విధంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలో దాదాపు వార్డులో రూ. 3 కోట్లతో రోడ్లు కాలువలు పనులు పూర్తి అవుతన్న ఘనత కూటిమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. మంత్రి ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు పరుగుపెడుతున్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తాటికొండ మహేష్‌బాబు, వడ్డే నాగేంద్ర, హిమామ్, హుస్సేన్, చిన్నరాముడు, తేజ, మాభాషా, కల్కి రాఘవేంద్ర, మల్లయ్య, రామయ్య పాల్గొన్నారు,

## వైసిపి నాయకుడుని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**పత్తికొండ,అక్టోబరు 31,ప్రభాతవార్త:**



పత్తికొండ 1వ ఎంపిటిసి మెంబరు ఖాజాబీ భర్త బండలు వలి అనారోగ్యంతో కర్నూలులో జిమ్‌కేర్ కామినేని హాస్పటల్ నందు చికిత్స పొందుతున్న ఆయనను శుక్రవారం మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని అతనికి మెరుగైన చికిత్స అంధించాలని వైద్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## నేటి నుండి ఎన్.టి.ఆర్. వైద్య సేవలు ప్రారంభం



**పత్తికొండ,అక్టోబర్ 31,ప్రభాతవార్త:** నేటి నుండి పత్తికొండ శ్రీరామ్ హాస్పటల్ నందు ఎన్.టి.ఆర్. వైద్య సేవలు తిరిగి ప్రారంభిస్తున్నట్లుగా శ్రీరామ్ హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ నీలకంఠ తెలిపారు. శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతు అక్టోబరు 10వ తేదీ నుండి బిల్లులు చెల్లించని కారణంగా ఎన్‌టిఆర్ వైద్య సేవలు నిలిపి వేయడం జరిగిందన్నారు. ఈ రోజు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్ తో అసోసియేషన్ సభ్యులతో చర్చలు ఫలప్రదమయ్యాయని, బిల్లులు చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని హామీ ఇవ్వడంతో నేటి నుండి శ్రీరామ్ హాస్పటల్ నందు యధావిధిగా ఎన్‌టిఆర్ వైద్య సేవలు అంధించడం జరగుతుందని కావున పత్తికొండ నియోజకవర్గం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

## దేశ సమైక్యత పోరాటయోధుడు సర్దార్ వల్లభాయ్ పటేల్



**కర్నూలు విద్య, అక్టోబరు 31, ప్రభాతవార్తః** దేశ సమైక్యత పోరాటయోధుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని కోడుమూరు నాయకులు వేల్పుల గోపాల్ అన్నారు. శుక్రవారం కోడుమూరు బాలాజీనగర్ బిజెపి కార్యాలయం నందు ఉక్కుమనిషి భారత రత్న సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని ఘనంగా నిర్వహించారు. బిజెపి నాయకులు వేల్పుల గోపాల్ మాట్లాడుతూ భారతదేశ తొలి హోంశాఖ మంత్రిగా పనిచేసిన ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ భారతదేశంలో ఉన్న 560 సంస్థానాలను కలిపి భారతదేశమంతా ఒకటిగా చేసిన వ్యక్తి సర్దార్ వల్లభాయ్ పటేల్ అన్నారు. నిజాంలు స్వయం ప్రతిపత్తి కోరితే భారతదేశమంతా సమైక్యంగా ఉండాలని భారతదేశంలో మీరంతా భాగస్వాములు కావాలని సూచించారు. ఈకార్యక్రమంలో కోడుమూరు రూరల్ మండల అధ్యక్షులు బెస్త ఈరన్న, ఆదినారాయణ, రాఘవ ఆచారి, సోమల నాయుడు, వెంకటేశ్వర్లు, వైకుంఠ సూర్య, మద్దిలేటి, నాగరాజు, ఉపేంద్ర పాల్గొన్నారు.

## దేశనేతలను స్మరించుకోవడం అందరి బాధ్యత..

- సర్దార్ వల్లబాయ్‌పటేల్ జయంతి..ఇందిరాగాంధీ వర్ధంతి..



**కోసిగి, అక్టోబరు 31, ప్రభాతవార్త :** దేశం కోసం అహర్నిశలు కృషి చేసిన దేశ నేతలను స్మరించుకోవడం అందరి బాధ్యత అని, ముఖ్యంగా ప్రతి పౌరుడు గుర్తించుకోవాలని చైతన్య పాఠశాల యాజమాన్యం లక్ష్మన్న, శ్యాంప్రసాద్‌లు అన్నారు..శుక్రవారం దేశ మాజీ తొలి మహిళా ప్రధాని వర్ధంతి, ఉక్కు మనిషి సర్దార్ వల్లబాయ్ పటేల్ జయంతిని చైతన్య స్కూల్‌లో విద్యార్థుల మధ్య పాఠశాల యాజమాన్యం చేపట్టారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం కోసం ఎంతో కృషి చేసి ముష్కరుల చేతుల్లో బలి అయిన ఇందిరా గాంధీ గురించి పిల్లలకు వివరించారు.. అలాగే ఉక్కు మనిషిగా పేరొందిన సర్దార్ వల్లబాయ్ పటేల్ గురించి వారు దేశం కోసం ప్రాణార్పణ చేసిన విధానం గురించి పిల్లలకు క్షుణ్ణంగా వివరించి వారి బాటల్లోనే నడవాలని సూచించారు.. దేశంలోనే తొలి మహిళా ప్రధాన మంత్రిగా సమర్థవంతంగా పని చేసిన ఇందిరాగాంధీ చరిత్ర పుటల్లోకి ఎక్కారన్నారు.. ఉక్కుమనిషిగా దేశ ప్రజలచేత కొనియాడబడుతున్న సర్దార్ వల్లబాయ్ పటేల్ దేశానికి చేసిన సేవలను కొనియాడి వారినిన గుర్తించుకోవడం భారతదేశ సంస్కరణ అన్నారు.. అనంతరం ఇందిరాగాంధీ, వల్లబాయ్ పటేల్ చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లలర్పించారు.. పాఠశాల ఉపాధ్యాయులు ఈరమ్మసుజాత, రమ్య, రేణుక, అనురాధ, మౌనిక, ఆసీఫా, విద్యార్థులు, పాల్గొనా ్నరు..

## డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జాతీయ సమైక్యత దినోత్సవం




**నందికొట్కూరు,అక్టోబరు 31,ప్రభాతవార్త:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో జాతీయ సమైక్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శుక్రవారం కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ రవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు విద్యార్థినీ విద్యార్థులు ఎల్లవేళల దేశ సమైక్యతకు కట్టుబడి ఉండాలని ఆయన సందేశం ఇచ్చారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవిత చరిత్ర, ఆయన స్వతంత్ర భారత దేశానికి ప్రధమ ఉప ప్రధానిగా మరియు హోంమంత్రిగా అంధించిన సేవలను కొనియాడుతు ఆయన ధైర్యసాహసాల గురించి కళాశాల అకాడమిక్ కోఆర్డీనేటర్ రాజనీతిశాస్రకత అధ్యాపకులు, డా.ఆర్.,రఘుపతి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కె.ఖాజా హుస్సేన్, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సమెక్యతా సూత్రమే విజయ సోపానం

**కర్నూలు విద్య, అక్టోబరు 31, ప్రభాతవార్తః**



విద్యార్థులు దేశభక్తి, ఐక్యతాభావంతో ముందుకెళ్లాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఇందిరాశాంతి అన్నారు. క్లస్టర్‌యూనివర్శిటి పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా రాష్ట్రియ ఎక్తా దివస్‌ను స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి కార్యక్రమాలను ప్రిన్సిపాల్ ఎం ఇందిరాశాంతి ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ దేశం కోసం ఎంతో సేవ చేసిన జాతీయ నాయకులను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని విద్యార్థులకు వివరించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జే హేమంత్ మాట్లాడుతూ జాతీయ నాయకుల నుండి స్ఫూర్తి పొందాలని వారి అడుగుజాడల్లో నడవాల్సిన అవసరం ఉందన్నారు. చరిత్ర అధ్యాపకులు ఎ వెంకటస్వామి మాట్లాడుతూ సమైక్యతామూర్తి సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవితం, దేశ సమైక్యత కోసంచేసిన కృషి విద్యార్థులకు వివరించారు. రాజనీతి శాస్త్ర అధ్యాపకులు రోషన్ మాట్లాడుతూ దేశంలో ఐక్యతను ఏకత్వాన్ని కలిగించిన నాయకుడిగా చరిత్ర పుటల్లో స్థానం పొందిన వ్యక్తిగా సర్దార్‌పటేల్ సేవలను తెలిపారు. ఈకార్యక్రమంలో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పాతళగంగ వద్ద.. కృష్ణమ్మ హారతి..!







**శ్రీశైలంప్రాజెక్టు, అక్టోబరు31,ప్రభాతవార్త**
కార్తిక రెండవ శుక్రవారం సందర్భంగా సాయంత్రం పాతళగంగ వద్ద నెలకొల్పబడిన కృష్ణవేణి నదీమతల్లి విగ్రహానికి పూజాదికాలు,వస్త్ర సమర్పణ కార్యక్రమాలు జరిగాయి.పాతళగంగ ఘాట్ వద్ద నీటిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులకు విశేష పూజాదికాలు,దశహారతులు సమర్పించారు.నదీమతల్లికి పూజాదికాలు సారె సమర్పణ దశహారతులను అర్పించారు.లోక కల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు.ముందుగా మహాగణపతి పూజ చేసారు.సంప్రదాయాన్ని అనుసరించి నందిమతల్లికీ ఏకహారతి,నేత్రహారతి,బిల్వహారతి,నాగహారతి,పంచప శరతి,సద్యోజాతాది పంచహారతలు, కుంభహారతి, నక్షత్రహారతి,రథహారతి,కర్పూరహారతులు ఇచ్చారు. శ్రీశైల మహాక్షేత్రంలో కృష్ణానది పాతాళగంగ పేరుతో ఉత్తరవాహినిగా ప్రవహించడం వలన ఎంతో ప్రసిద్ధిని పొందింది.

# సహకార సంస్థల బలోపేతానికి కృషి చేస్తా : ఎంపీ బస్తిపాటి



**కర్నూలు అక్టోబర్ 31 ప్రభాతవార్త ప్రతినిధి :** సహకార సంస్థల బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు తెలిపారు..కర్నూలు నగరంలోని పశు వైద్యశాలలో అంతర్జాతీయ సహకార సంవత్సరం సందర్భంగా జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వర్క్ షాప్ లో ఆయన పాల్గొన్నారు... కార్యక్రమంలో భాగంగా ముందుగా దేశ తొలి హోమ్ మంత్రి, తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా డిసిఎంఎస్ చైర్మన్ నాగేశ్వర రావు యాదవ్ తో కలిసి ఎంపీ ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు.అనంతరం సహకార సంస్థల బలోపేతం, రైతుల సంక్షేమం పై చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాతి అని, వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం తరుపున ఆదుకుంటామన్నారు. జిల్లాలో కొర్రలు,అరికెలు, సాములు వంటి పంటలను రైతులు అధికంగా సాగు చేసే విధంగా ప్రభుత్వం ప్రోత్సహించడం తో పాటు వాటిని డిసిఎంఎస్ ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోబోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ నాగేశ్వర రావు యాదవ్, డి.సి.ఎస్.ఓ వెంకట కృష్ణుడు, జిల్లా సహకార అధికారి చెన్నమ్మ, ఉమ్మడి కర్నూలు జిల్లా గొర్రెల పెంపక దారుల సహకార సంఘం చెర్మన్ శ్రీనివాసులు, రాష్ట్ర కురువ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ, డిసిఎంఎస్ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు...

# పంచాయితీరాజ్ ఇంజనీర్లతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం



**నందికొట్కూరు,అక్టోబరు 31,ప్రభాతవార్త:**
మొంథా తుపాన్ వలన కురిసిన భారీ వర్షానికి నియోజకవర్గంలో రోడ్ల పరిస్థితులపై పంచాయితీరాజ్ ఇంజనీర్లతో నియోజకవర్గం శాసనసభ్యులు గిత్తా జయసూర్య సమీక్షా సమావేశం నిర్వహించారు. శుక్రవారం స్తానిక మార్కెట్ యార్డు కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతు మండలాల వారిగా గ్రామాలలో వర్షానికి దెబ్బతిన్న రోడ్లు, అంతర్గత రహదారులు, డ్రైనేజీలను గుర్తించి వెంటనే నివేదికను తయారు చేయాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరిష్కారించేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్ళడం జరుగుతుందని కావున పకడ్భందిగా నివేధికలు తయారు చేయాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అన్ని మండలాల పంచాయితీ రాజ్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

# గాయపడిన వైసిపి నాయకుడుని పరామర్శించిన ఎమ్మెల్యే



**ఆలూరు,అక్టోబరు 31,ప్రభాతవార్త:**
ఇటీవలే బైక్‌పై గుంతకల్ నుంచి ఆలూరుకు వస్తు రోడ్డు ప్రమాదంలో గాయపడిన వైసిపి నాయకుడు ప్రకాష్‌ను నియోజకవర్గం ఎమ్మెల్యే బూసినే విరుపాక్షి పరామర్శించారు. మాజీ ఎంపిటిసి భాస్కర్‌నాయుడు సోదరుడు ప్రకాష్ తీవ్రగాయాలు కావడంతో చికిత్స పొంది హాస్పటల్ నుండి డిశ్చార్జ్ అయి ఆలూరు చేరుకున్నాడు. ఈ విషయం తెలియడంతో శుక్రవారం ఎమ్మెల్యే ఆయన ఇంటికి వెళ్ళి పరామర్శించి త్వరగా కోలుకోవాలని, ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా కమిటీ సభ్యులు, జడ్పీటిసి, వైస్ ఎంపిపి, పార్టీ అనుభంద విభాగాల సభ్యులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులు డాక్టరు కావడము.. అయనకు ఇష్టంఉండదు



**కోవెలకుంట్ల, అక్టోబరు 31,ప్రభాతవార్త**
పేద విద్యార్తులు డాక్టరు కావడము అంటు మన ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఇష్టము లేదని బనగానపల్లె మాజీ యంయల్ఎ కాటసానిరామిరెడ్డి అరోపించారు. మెడికల్ కాలేజిలు ప్రవేటీకరణకు వ్యతిరేఖము రాష్ట్ర వ్యాప్తంగా వైసిపి పార్టి కోటీ సంతకాల కార్యక్రము చేపట్టింది,.అందులో బాగంగా శుక్రవారము కోవెలకుంట్ల పట్టణంలోని బివిసుబ్బారెడ్డి పార్కువద్ద కోటీ సంతకాల కార్యక్రము చేపట్టారు దీనికి పట్టణంలో అన్యూహమైన స్పందన లబించింది, ఎవరు పిలువ పోయిన స్వచ్ఛందముగా వచ్చి సంతకాలు చేశారు. మెడికల్ కాలేజిలు ప్రభుత్వమే నడుపాలని ఉద్దేశ్యము ఈ సంతకాలు చేస్తున్నారు. ఈసందర్బముగా కాటసాని మాట్లాడుతూ తెలుగు దేశం నాయకులకు వారి అద్యక్షునికి పేద విద్యార్థులు డాక్టర్లు కావడము ఇష్టం లేదని అరోపించారు ఈకార్యక్రమంలో రిటైండ్ యన్‌జిఓ సంఘం రాష్ట్ర ఉపాధ్యాక్షులు గువ్వల రామకృష్ణారెడ్డి చిక్కెపల్లి ప్రసాదరెడ్డి వైసిపి యువ నాయుడు,రాంభూపాల్‌రెడ్డి రాష్ట్ర ముస్లీమైనార్టి కార్యదర్శిదిలు బాష, అక్బరుబాషా దాదురామసుబ్బారెడ్డి సౌదిరదిన్నె సర్పంచు మదుసూదనరెడ్డి వెలగటూరు సర్పంచు యల్‌వి సుదాకరరెడ్డి కర్రహర్శవర్దనరెడ్డి చిన్నకొప్పెర్ల మోహన్‌రెడ్డి కలుగొట్ల బాస్కరరెడ్డి ఉప్పరి సుబ్బరాయుడు మహమ్మద్ రఫీ, డిసివుశేన్ అన్వరుకాన్ రాజేష్ శ్రీనివాసనాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సీసీఐ తేమ పరీక్షల మిషన్లలో.. అనుమానాలు

**: మార్కెట్ వైస్ చైర్మన్ ఆదూరి విజయ్ కృష్ణ.**

**ఆదోని అక్టోబర్ 31 ప్రభాతవార్త :**
ఆదోని పరిధిలోని సీసీఐ (కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) కేంద్రంలో స్లాట్ బుకింగ్ చేసుకున్న రైతులు తేమ శాతం పరీక్షలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఫిర్యాదులు అందాయి. ఈ నేపథ్యంలో ఆదోని మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఆదూరి విజయ్ కృష్ణ స్థానికంగా ఉన్న ఎన్‌డీబీఎల్ ఫ్యాక్టరీలో ఆకస్మిక సందర్శన నిర్వహించారు. పర్యటనలో తేమ శాతం పరీక్షించే యంత్రాలు (మాయిస్చర్ టెస్టింగ్ మిషన్స్) సరిగ్గా పనిచేయడం లేదని రైతులు వెల్లడించారు. ఈ అంశంపై వైస్ చైర్మన్ తీవ్రంగా స్పందిస్తూ, "సీసీఐ అధికారులు ఏవైనా అక్రమాలకు పాల్పడితే క్షమించేది లేదు, అవసరమైతే సెంట్రల్ విజిలెన్స్ అధికారుల ద్వారా దాడులు నిర్వహిస్తాం" అని హెచ్చరించారు. అలాగే, తేమశాతం పరీక్షించే యంత్రాల్లో జీరో తప్పనిసరిగా చూపించాల్సిందిగా స్పష్టం చేశారు. జీరో సరిగా లేకపోతే వెంటనే రైతులు తనకు సమాచారం అందించాలని సూచించారు. మార్కెట్ యార్డ్ వైస్



చైర్మన్ ఆదూరి విజయ్ కృష్ణ రైతులకు హామీ ఇస్తూ, "రైతులను మోసం చేసే, అన్యాయం చేసే లేదా అక్రమాలు చేసే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టము. రైతు సంక్షేమమే మా లక్ష్యం" అని పేర్కొన్నారు. అదేవిధంగా ఆయన తెలిపారు, "కేంద్ర ప్రభుత్వం రైతుల లాభాపేక్షే ప్రధాన లక్ష్యంగా సీసీఐ విధానాలు అమలు చేస్తోంది. ప్రతి రైతు న్యాయమైన ధర, పారదర్శక పరీక్షలతో లాభం పొందేలా చర్యలు తీసుకుంటాం" అని అన్నారు.

# దేవరగట్టు శ్రీ మాలమల్లేశ్వరస్వామి.. అభివృద్ధికి కృషి చేస్తా

**– ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి**

**హొళగుంద, అక్టోబరు31, ప్రభాతవార్త;**
రాష్ట్రంలోనే ఎంతో ప్రసిద్ధి గాంచిన దేవరగట్టు శ్రీ మాలమల్లేశ్వరస్వామి అభివృద్ధికి కృషి చేస్తామని ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి, టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి శివప్రసాద్‌లు అన్నారు. శుక్రవారం దేవరగట్టులో నూతనంగా ఎన్నికైన దేవరగట్టు ఆలయ కమిటీ చైర్మన్ కురువ వీరనాగప్ప, ఆలయ కమిటీ వైస్ చైర్మన్‌గా లక్యానాయక్‌తో పాటు ఆలయ కమిటీ సభ్యులుగా సుగ్గల్లి దర్గప్ప, చాకలి రంగస్వామి, బోయ నీరుగంటి మల్లయ్య, పీర్‌సాబ్, హరిజన శేఖన్న, కొత్తపేట బోయ వెంకటేష్, కొత్తపేట శ్రీనివాసులు, జమ్మేనాయక్, మల్లికార్జుననాయక్, విట్టల్ నాయక్, తిప్పయ్యనాయక్, కమిటీ సభ్యులతో పురోహితులు రవిశాస్త్రి, గిరిస్వామి నేతృత్వంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి మాట్లాడుతూ దేవరగట్టు శ్రీ మాల మల్లేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి కొత్తగా ఎన్నికైన చైర్మన్, ఉప చైర్మన్, కమిటీ సభయులు కృషి చేయాలని సూచించారు. కొత్తపేట, నెరణికి, నెరణికితండా గ్రామాల భక్తుల ఆధ్వర్యంలో దేవరగట్టును అభివృద్ధికి పటిష్టంగా కృషి



చేయాలని సూచించారు. టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి శివప్రసాద్ మాట్లాడుతూ గతంలో దేవరగట్టు ఆలయ చైర్మన్‌గా ఉన్న వారు హుండీ డబ్బులతో దేవరగట్టులో ఎలాంటి అభివృద్ధి పనులు చేయకుండా హుండీ డబ్బులను స్వాహా చేశారని ఆరోపించారు. ఇకపై అలాంటివి జరగకుండా పగడ్బందీగా హుండీ డబ్బులకు రక్షణ కల్పించాలన్నారు. ఖర్చు పెట్టే ప్రతిఒక్క రూపాయిని రికార్డుపరంగా నమోదు చేయాలన్నారు. ఆలయ అభివృద్ధిలో ముందుండాలని పిలుపునిచ్చారు.

**– వైకుంఠం దంపతుల సహకారంతో ఆలయాన్ని అన్నివిధాలా అభివృద్ధి ; ఆలయ కమిటీ చైర్మన్ కురువ వీరనాగప్ప**

రాష్ట్రంలో ప్రసిద్ధిగాంచిన దేవరగట్టు మాల మల్లేశ్వరస్వామి వారి ఆలయాన్ని వైకుంఠం దంపతులు వైకుంఠం జ్యోతి, వైకుంఠం శివప్రసాద్‌ల సహకారంతో అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని నూతనంగా ఎన్నికైన ఆలయ కమిటీ చైర్మన్ కురువ వీరనాగప్ప అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి, టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి శివప్రసాద్‌లు తనపై నమ్మకం ఉంచి పదవి కట్టబెట్టినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఆలయ అభివృద్ధికి పాటుపడతానన్నారు. ఈ కార్యక్రమంలో ఆలూరు మార్కెట్‌యార్డు చైర్మన్ బిల్లేకల్ వెంకటేష్, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ కురువ జయరామ్, హొళగుంద టీడీపీ సీనియర్ నాయకులు ఈడిగ గోవిందగౌడ్, మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య, యువ నాయకులు హెబ్బటం విష్ణువర్ధన్‌రెడ్డి, గజ్జహళ్లి నభిరసూల్, హొళగుంద రాము, సుళువాయి మల్లికార్జున, సుళువాయి భీమలింగ, మండలంలోని అన్ని గ్రామాల నుంచి టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హెల్త్ అండ్ వెల్త్ బాధితులు.. అందోళన చెందాల్సిన పని లేదు.. న్యాయం చేస్తాం

**నంద్యాల, అక్టోబరు 31,ప్రభాతవార్తప్రతినిధి**
దొర్నిపాడు మండడంలోని హెల్త్ అండ్ వెల్తఫైనాన్సు సోల్యూషన్ పేరుతో పని చేసిన సంస్థ ఉద్యోగాల పేరుతో ్రపజలను మోసం చేసిన ఘటనపై బాదితులకు న్యాయం చేసేందుకు చట్టపరమైన చర్యలు తీసుకుంటాము ఎవరు అందోళన చెందవద్దని జిల్లా కలెక్టరు రాజకుమారి చెప్పారు. శుక్రవారము నంద్యాల కలెక్టరేట్ ఎదుట హెల్త్‌అండ్‌వెల్త్ సంస్థలకు డబుబ్లఉ చెల్లించిన బాదితులతో కలెక్టరు రాజకుమారి జిల్లా యస్‌పి సునీల్‌షేరాన్‌సంయుక్తముగా సమావేశము నిర్వహించారు.జేసి కార్తీక్, అళ్లగడ్డ డియస్‌పి ప్రమోద్‌లు పాల్గొన్నారు.ఈ సందర్భము కలెక్టరు మాట్లాడుతూ మిమ్ములను మోపం చేసిన ఉద్యోగాలి వ్వాలన్నా నేపముతో సుమారు 850 మంది బాదితుల నుండి ఒక్కొక్కరికి వద్ద రూ 3.5లక్షలు వసూలు చేశారని చెప్పారు. ఒక్కొక్క నెలకు అరగంట పపని చేస్తే రూ 40000జీతము ఇస్తామని చెప్పి చాలా మందిని నమ్మబలికారి చెప్పారు. దీనితో బాదితులు ఇంట్లోని బంగారు, ఇల్లు అస్తులు తాకట్ట పెట్టి అ సంస్థ నిర్వాహకులకు డబ్బులు చెల్లించినట్లు తెలిపారు. ఈ నెల జీతాలు ఇవ్వకపోవడముతో బాదితులు పోలీసులకు పిర్యాదు చేశారని వివరించారు. బాదితు



ఇప్పటి వరకు సంస్థ నుండి ఎటువంటి అగ్రిమెంటు లేద లిఖిత పూర్వక ఒప్పందము తీసుకోలేని వారు అందించిన సమాచారాన్ని అదారముగా చేసుకుని పోలీసులు డాక్యుమెంటేషన్ దర్యాప్తు చేపట్టుతున్నట్లు కలెక్టరు చెప్పారు. బాదితులుజిల్లా యంత్రాంగానికి సహకిరిస్తే త్వరితగిన న్యాయంచేస్తామన్నరు. అలాగే పోలీసు వాఖ ఇప్పటికే హెల్త్‌అండ్‌వెల్త్‌సంస్థ బ్యాంకు ఖాతాఉ అస్తుల వివరాలను స్వాదీనము చేసుకునే ప్రక్రియలు ఉందని వీటి ద్వారాడబ్బు ప్రవాహంపై లోతైన విచారణ జరుపనున్నట్లు పేర్కొన్నారు, ఈప్రక్రియి పూర్తివ్వడానికి రెండు నుంచి మూడ నెలల సమయంల పడుతుందని అ తర్వాత కోర్టు ద్వారా చట్టపరమైన చర్యలు తీసుకుని బాదితులకు న్యాయం చేస్తామన్నారు. బాదితులు ఎటువంటి దర్నాలు గందరగోళాలు చేయకుండా అదికార యంత్రాంగానికి సహకరించాలని కలెక్టరు విజ్ఞప్తిచేశారు. అనంతరము యస్‌పి మాట్లాడుతూ హెల్త్‌అండ్‌వెల్త్ సంస్థకు డబ్బులు చెల్లించి మోస పోయినబాదితుల పిర్యాదుల అదారముగా ఈ నెల 14తేదని అదికారికంగా ఎఫ్‌ఐఅర్‌నమోదు చేసినట్లు తెలిపారు. కేసు నమోదు అయినఅనంతరము చట్టపరమైన అన్ని ప్రక్రియలు వేగంగా ముందుకుసాగుతున్నాయని చెప్పారు. బాదితులు తమ వద్ద ఉన్న సంబందిత వివరాలు సాక్ష్యాలు బ్యాంకు రశీదులు వంటి సమాచారిని పోలీసు శాఖకు అందిస్తే విచారణ మరింత సులభముగా అవుతుందన్నారు. పోలీసు శాఖ ఇప్పటికే సంస్థనిర్వహకుల బ్యాంకు ఖాతాలు అస్తుల వివరాలను గుర్తించే ప్రక్రియలో ఉందని చెప్పారు. అవసరమైన అదారాలుసేకరించిన తర్వాత అస్తులను సీజ్ చేసి కోర్టుకు అప్పగించడము తద్వారా బాదితులకు తగిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. కేసు చట్టపరమైన దశలోకి వెల్లిన తర్వాత మొత్తం ప్రక్రియ ఊర్తవ్వడానాకిక రెండు మూడు నెలలు సమయంపట్టవచ్చని చెప్పారు. అందుకు బాదితులు ఎటువంటి అందోళన గాని అశాంతి గాని చెందకుండ పోలీసలకు సహకరించాలని యస్‌పి తెలిపారు.

# బస్సు కోసం వస్తే.. రోగాలే..!

**: కంపు కొడుతున్న బస్టాండ్**
**: ప్రాంగణమంతా చెత్తాచెదారమే**
**: పట్టించుకోని ఆర్టీసీ అధికారులు**

**ప్యాపిలి అక్టోబర్ 30 ప్రభాతవార్త:**
ఆర్టీసీ బస్సులలో ప్రయాణం సురక్షితమని చెప్తున్న ఆర్టీసీ సంస్థ చెబుతున్న మాటలు ఆచరణలో కనిపించడం లేదు. బస్సుల కోసం ఏర్పాటుచేసిన బస్టాండ్‌లో చెత్తమయంగా మారి కంపు కొడుతున్నాయి. ప్రయాణికులకు ఉండాల్సిన బస్సు ప్రాంగణాలు అంటు వ్యాధులు ప్రబలే ప్రాంతాలుగా నిలుస్తున్నాయి. బస్సుల కోసం బస్టాండ్ కు వెళ్తే రోగాలు వచ్చే అవకాశాలు ఉన్నాయి. దుర్గంధ భరితంగా మారిన ప్యాపిలి బస్టాండ్ పై ప్రభాతవార్త కథనం. నంద్యాల జిల్లాలో అతిపెద్ద మండలం గా గుర్తింపు పొందిన ప్యాపిలి మండలం అభివృద్ధిలో మాత్రం చిట్టచివరి స్థానంలో నిలుస్తుంద. మండల కేంద్రంలోని బస్టాండ్ లో కనీస వసతులు లేక ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. బస్టాండ్ ప్రాంతం అంటువ్యాధులు వ్యాపించే చెత్తకుప్పల మయంగా మారింది. హోటళ్లలోని చెత్తాచెదారంను కొత్త బస్టాండ్ ప్రాంగణంలోనే పారవేయడం వల్ల దుర్గంధంతో కంపు కొడుతున్నాయి. ప్రజలు కూడా బస్టాండ్‌ప్రాంతంలోనే మల మూత్రాలను విసర్జించడం వల్ల వస్తున్న దుర్వాసనతో ప్రయాణికులు ముక్కులు మూసుకుని వెళ్తున్న పరిస్థితులు నెలకొన్నాయి. డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేక లేకపోవడం వల్ల చెత్త చెదారం నిండిపోయి బస్టాండ్ దుర్గంధభరితంగా మారి ప్రయాణికులకు ఇబ్బంది కలుగుతోంది.బస్టాండ్ లో కూర్చొని బస్సు ప్రయాణం చేయాలంటే కష్టంగా ఉందని పిల్లలు వృద్ధులు రోగాలు వస్తాయని వాపోతున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి ప్యాపిలి బస్టాండ్ లో నెలకొన్న చెత్తాచెదారాన్ని తొలగించే శుభ్రం చేయాలని ప్రజల కోరారు..



# శాంతి యాగంలో పాల్గొన్నా బివి దంపతులు.



**ఎమ్మిగనూరు రూరల్ అక్టోబర్ 31 ప్రభాతవార్త :**
పట్టణ లో శాంతి యాగంలో పాల్గొన్న ఎమ్మెల్యే బి.వి జయనాగేశ్వర రెడ్డి దంపతులు మొదటి పూజ గణనాధుని పూజలో పాల్గొని స్వామి వారి సమక్షంలో కుటుంబ సమేతంగా పూజలు చేశారు.శుక్రవారం ఈ సందర్భంగా బివి మాట్లాడుతూ పట్టణములో వై డబ్ల్యూ సి గ్రౌండ్ లో నిర్వహించిన ఈ మహా యాగానికి ప్రతి ఒక్కరు కుటుంబ సమేతంగా పాల్గొని ఈ యాగాన్ని విజయవంతం చేయాలని అలాగే ఈ యాగం ఎమ్మిగనూరుల నిర్వహించడం చాలా సంతోషకరమని, అదృష్టంగా భావిస్తున్నానని బివి అన్నారు. నియోజవర్గంలోని ప్రజలు, రైతులు, వ్యాపారస్తులు,అందరు సుఖసంతోషాలతో ఆనందంగా ఉండాలని ఈ యాగం వలన పాడిపంటలు సుభిక్షంగా ఉండాలని ఆ దేవుని కోరుకుంటున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లయ్య,భాస్కర్ల చంద్రశేఖర్,పట్టణ అధ్యక్షులు మాచాని మహేష్, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# టెక్స్ టైల్ పార్క్‌ను పరిశీలించిన జాయింట్ కలెక్టర్

**ఎమ్మిగనూరు రూరల్ అక్టోబర్ 31 ప్రభాతవార్త :**
మండలం పరిధిలోని జవహర్ లాల్ నవోదయ విద్యాలయం దగ్గర లో ఉన్న టెక్సటైల్ పార్కులును జాయింట్ కలెక్టర్ నూరుల్ కుమార్, ఆదోని ఇంచార్జ సబ్ కలెక్టర్ అజయ్ కుమార్ తో కలిసి టెక్స్ టైల్ పార్కులును పరిశీలించారు. శుక్రవారం మండల పరిధిలోని నవోదయ పాఠశాల దగ్గరలో ఉన్న పార్క్ స్థలాన్ని జాయింట్ కలెక్టర్,సబ్ కలెక్టర్,తహసీల్దార్ శేషఫణి అడిగి లీ.బి లేఅవుట్ మరియు టెక్సటైల్ పార్క్ నకు కేటాయించిన స్థలాన్ని పరిశీలించి సదరు స్థలమునందు జరుగుచున్న పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దారు, కూడా అధికారులు, ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘరాన మోసగాళ్ల నుండి న్యాయం చేయాలని అందోళన

**నంద్యాల, అక్టోబరు 31,ప్రభాతవార్తప్రతినిది**
దొర్నిపాడు మండలంలో ఘరానా మోసగాళ్లతో సర్వం కోల్పోయాము న్యాయం చేయాలని కలెక్టరు కార్యాలయం వద్ద వందాలది మంది బాదితులు అందోలన చేశారు. హెల్త్ అండ్ వెల్త్ ఫైనాల్సియల్ సోల్యూషన్ కంపెనీ పేరుతో ఘరాన మోసం చేశారంటు బాదితులు అందోళన చేపట్టారు. శుక్రవారము దోర్నిపాడు నుండి వందలాది మంది బాదితులు పోలీసులను అశ్రయించి న్యాయం జరుగ లేదని కలెక్టరు కార్యాలయం వద్ద అందోళన చేశారు. దీనికిస్పందించి కలెక్టరు ,యస్‌పిలు వారిని పిలిపించి చర్యలు జరిపి న్యాయం చేస్తామన్నారు.

# విగ్రహాప్రతిష్టలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కాటసాని



**బనగానపల్లె, అక్టోబరు 31, ప్రభాతవార్తః**
మండలంలోని చెర్లో కొత్తూరు గ్రామంలో శ్రీగణపతి పార్వతీ నందు సీతారామాంజనేయ, కృష్ణుడు నవగ్రహా ధ్వజస్థంబ పెద్దమ్మ బొడ్డురాయి ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, అవకు మండల వైసీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి, గుండ్ల శింగవరం సర్పంచ్ కాటసాని రామాకాంత్‌రెడ్డి, వైసీపీ నాయకులు ఆశ్వర్థరెడ్డి, మాధవరెడ్డి, చిన్నపరెడ్డి గ్రామపెద్దలు వంగల తిరుపాల్‌రెడ్డి, ఒంటెద్దు రామసుబ్బారెడ్డి, ఒంటెద్దు శివరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అన్నిరకాల సౌకర్యాలు కల్పించాలి

**-మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ**



**బేతంచెర్ల, అక్టోబరు 31, ప్రభాతవార్తః**
రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల కోసం ఖర్చుచేస్తున్న నిధులతో అన్నిసౌకర్యాలు ఏర్పాటు చేసేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ అన్నారు. శుక్రవారం పట్టణ సమీపంలోని బనగానపల్లె రహదారిలో ఉన్న కస్తూరిబా గాంధీ విద్యాలయం నందు విద్యార్థినిలకు దుప్పట్లను మండల నాయకులతో కలిసి ఆమె పంపిణి చేశారు. విద్యార్థినిలు చదువుకునేందుకు కావాల్సిన వసతుల విషయం తన దృష్టికి తీసుకురావాలని సిబ్బందికి సూచించారు. ఈకార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు యల్ల నాగయ్య, పట్టణ అధ్యక్షురాలు బుగ్గన ప్రసన్నలక్ష్మీ, భీమేశ్వర్‌రెడ్డి, ఇతర నాయకులు, అధికారులు ఉన్నారు.